




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 100 | కర్నూలు | ఆదివారం 04 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్దశ

**ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రాబు**

**ఎపి అభివృద్ధిలో భాగస్వామ్యం కావడంపై మోడీ హర్షం**





అమరావతి,మే3(శ్రీచక్ర) : ప్రజల సహకారం, కేంద్ర మద్దతు, పక్కా ప్రణాళికతో అమరావతిని నిర్మిస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభం విజయవంతంపై ఎక్స్ లో సిఎం స్పందించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా, సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదకశక్తిగా నిలిచేలా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు.. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.ఇక, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాగా, ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీ-గా రాజధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ.. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చంద్రబాబు వెల్లడించారు.

# పాకిస్తాన్‌కు భారత్ షాక్..

**దిగుమతులపై పూర్తి నిషేధం!**



భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తత మరింత తీవ్ర రూపం దాల్చింది. యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. కశ్మీర్ లోయలోని పహల్గాంలో ఇటీవల జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశాన్ని తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది. అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడి, మరోసారి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం పట్ల భారత్ ఆగ్రహాన్ని పెంచింది. ఈ నేపథ్యంలో, భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. కేవలం మాటల ఖండనతో సరిపెట్టకుండా, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పొరుగు దేశంపై ఆంక్షలు కఠినతరం చేసింది. ఇప్పటికే పాక్‌తో ఉన్న సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇండియాలో ఉన్నా పాకిస్తాన్ పౌరులను తిరి వెళ్లేలా డెడ్ లైన్ విధించింది. భారత గగనతలంపై పాక్ విమానాలను నిషేధించింది. తాజాగా పాక్‌ను ఆర్థికంగా గట్టి బుద్ధి చెప్పేందుకు మోదీ సర్కార్ అడుగులు వేస్తోంది. పాక్ దుర్చర్యలకు ప్రతీకారంగానూ, ఉగ్రవాదానికి ఆర్థిక వనరులను అడ్డుకునే ప్రయత్నంలోనూ, భారత్ ప్రభుత్వం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్ నుంచి భారతదేశంలోకి వచ్చే అన్ని రకాల దిగుమతులపై పూర్తి నిషేధం విధించింది. ఇది కేవలం పాక్షిక ఆంక్షలు కాదు, మొత్తం వాణిజ్య సంబంధాలపై పడిన గొడ్డలిపెట్టు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ మేరకు అధికారికంగా ఒక కీలక నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ నోటిఫికేషన్‌లో పొందుపరిచిన వివరాల ప్రకారం, పాకిస్తాన్ నుంచి ఏ ఒక్క వస్తువును కూడా ఇకపై భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడానికి అనుమతి లేదు. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అంటే, ఈ నోటిఫికేషన్ వెలువడిన క్షణం నుంచే, పాక్ నుంచి వచ్చే ప్రతి వస్తువు భారత సరిహద్దుల వద్ద నిలిచిపోతుంది. ఖనీలివతీవట ః౫ ఔవలీబి ౫బిజీ౫ గతంలో కొన్ని నిర్దిష్ట వస్తువులు, లేదా పరిమిత స్థాయిలో మాత్రమే వాణిజ్యం జరిగేది. అయితే, పహల్గాం దాడి వంటి ఘటనలు చోటుచేసుకోవడంతో భారత్ కఠినమైన వైఖరి తీసుకుంటుంది. ఇప్పుడు విధించిన ఈ పూర్తి నిషేధం, ఉగ్రవాదం పట్ల భారత్ వైఖరి ఎంత కఠినంగా ఉందో తెలియజేస్తుంది. పాకిస్తాన్ తమ భూభాగం నుంచి పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలపై చర్యలు తీసుకునే వరకు, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు వాణిజ్య సంబంధాలు పునరుద్ధరణ కష్టమేననే బలమైన సంకేతాన్ని భారత్ ఈ చర్య ద్వారా ఇచ్చింది.

## పెంచలకోన బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

**అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం**



నెల్లూరు,మే3(శ్రీచక్ర) : పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లను శనివారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకున్నారు. పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పెంచలకొన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆనం ఆదేశాలు జారీచేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్లు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. 12 రోజుల పాటు- కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు నెలల క్రితం పులి సంచరిస్తోందని సోషల్ మీడియాలో వచ్చిన నేపథ్యంలో ఫారెస్ట్ డిపార్ట్మెరట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆనం ఆదేశించారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అర్చకుల సూచనల మేరకు ఆగమ శాస్త్రం ప్రకారం బ్రహోత్సవాలకు ఏర్పాట్లు-చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

## అమరావతి పునర్నిర్మాణం ఓ పెద్ద మైలురాయి

**రాజధాని రావడం వైకాపాకు ఇష్టం లేదు**

**ఇప్పటికైన ప్రజలకు క్షమాపణ చెబితే మేలు**

**మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి**

విజయవాడ,మే3((శ్రీచక్ర) :ఏపీ రాజధాని అమరావతి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కడుపు మంట అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. అమరావతి రీలాంచ్ కార్యక్రమంపై స్పందిస్తూ.. రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యా యన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు.. అలా చేస్తే.. తెలుగు ప్రజలు క్షమించకపోయినా.. దేవుడు వారిని క్షమిస్తారని వ్యాఖ్యానించారు.. ఇక, అమరావతి రీలాంచ్ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలమంది గ్రామాల్లో ఉండిపోయారని తెలిపారు.. సభలో సీఎం చంద్రబాబు నాయుడు పనితీరుపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంపై ఆయనకు ఉన్న కమిట్‌మెంట్‌ను తెలియజేస్తాయన్నారు పార్థసారథి.. అమరావతి శక్తిని సాక్ష్యాత్తు ప్రధాని మోడీ గుర్తించి కీర్తించారు..

# హిందూపురం బాగా అభివృద్ధి చెందుతుంది..

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్..**

**హిందూపురంలో 85వ వాసవి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి టి.జి భరత్**

**రెండున్నర కేజీల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి బంగారు విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి**



హిందూపురం నియోజకవర్గాన్ని తమ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేయనుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. హిందూపురంలో నిర్వహించిన 85వ వాసవి మాత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులతో కలిసి ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో రెండున్నర కేజీల బంగారంతో తయారుచేసిన వాసవి కన్యకా పరమేశ్వరి మాతా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. రెండున్నర కేజీల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి బంగారు విగ్రహం రూ.3 కోట్లు ఖర్చు చేసి తయారు చేయడం చాలా సంతోషకరమన్నారు. విగ్రహం తయారుచేసేందుకు సహకరించిన దాతలందరినీ ఆయన అభినందించారు. ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని మంత్రి టి.జి భరత్ చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఆర్యవైశ్యులంటే ప్రత్యేక అభిమానం అని చెప్పారు. వాసవి అమ్మవారి ఆత్మార్పణ రోజుని తమ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని ఆయన గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు కూడా తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అండగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందువరుసలోనే ఉంటారన్నారు. ప్రజలకు ఏదైనా ఆపద వస్తే సహాయం చేసేందుకు ఆర్యవైశ్యులు ముందుంటారన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయాల్లో కూడా ఆర్యవైశ్యులు రాణించాలని మంత్రి చెప్పారు. ఆర్యవైశ్యులకు ఎలాంటి సహకారం కావాలన్నా తాను ముందుంటానని హామీ ఇచ్చారు. దివంగత నాయకుడు రోశయ్య తర్వాత ఆర్యవైశ్యులకు పెద్ద దిక్కుగా తన తండ్రి టి.జి వెంకటేష్ ఉన్నారన్నారు. తిరుపతిలో సీతమ్మవారి ట్రస్టు భూములను కాపాడేందుకు టి.జి వెంకటేష్ ఎంతో కృషి చేశారన్నారు. తమ కుటుంబంపై ప్రేమ చూపిస్తున్న ఆర్యవైశ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎప్పటికీ ఆర్యవైశ్యుల ఆశీర్వాదాలు తమపై ఉండాలని ఆయన వారిని కోరారు. ఇక ప్రతి ఒక్కరూ గోసేవ చేయాలని టి.జి భరత్ చెప్పారు. గోమాత దీవెనల వలనే తాను ఈ స్థాయిలో ఉన్నానన్నారు.హిందూపురం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణ ఉండటం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. లేపాక్షికి సంబంధించిన భూముల సమస్య తీరి ఇక్కడకు భారీగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రి టి.జి భరత్ తెలిపారు. బెంగుళూరు విమానాశ్రయానికి దగ్గరగా ఈ ప్రాంతం ఉందని, తమ కూటమి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు పెద్ద ఎత్తున సహకారం అందివ్వడం వలన హిందూపురానికి పరిశ్రమలు తప్పకుండా వస్తాయన్నారు. కార్యక్రమంలో భాగంగా బంగారు విగ్రహం తయారుచేసేందుకు సహకరించిన దాతలను ఆయన సన్మానించారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను సన్మానించారు.

# రేషన్‌కార్డుదారులకు నో చింత.. గడువు పెంచిన సర్కార్




అమరావతి, మే 3(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఓ గడువును కూడా విధించింది. ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది సర్కార్. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. పలు కారణాలతో ప్రజలు ఈ కేవైసీని పూర్తి చేయలేకపోయారు. ఈ క్రమంలో ఇలాంటి వారికి కోసం ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ కేవైసీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది.కాగా.. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. అందులో భాగంగానే జనవరిలోనే ఈకేవైసీపీ ప్రక్రియను ప్రారంభించింది. ఈకేవీసీ పూర్తి చేసుకునేందుకు ఏప్రిల్ 30 వరకు గడువు విధిస్తూ.. ఆలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో రేషన్ సరుకులు నిలిపివేస్తామని అధికారులు ప్రకటనలు ఇచ్చారు. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించండి :జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా





కర్నూలు,మే 03 (శ్రీచక్ర): శ్రీశైలం దర్శనానంతరం తిరిగి వస్తూ నంద్యాల జిల్లా బైర్లూటి సమీపంలో ప్రమాదానికి గురై గాయపడిన బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ఆదోని పట్టణ వాసులు శ్రీశైలం దర్శనానంతరం తిరిగి వస్తూ నంద్యాల జిల్లా బైర్లూటి సమీపంలో ప్రమాదానికి గురై గాయపడి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సందర్భంగా శనివారం వారిని జిల్లా కలెక్టర్ పరామర్శించారు. పురుషుల మరియు స్త్రీల వార్డులలో చికిత్స పొందుతున్న వారి దగ్గరకు వెళ్ళి జిల్లా కలెక్టర్ వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాధితులకు ధైర్యం చెప్పారు..గాయపడ్డ వారందరికీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి పర్యటనలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగస్వామి , జిల్లా అధ్యక్షుడు వీరన్న పాల్గొన్నారు.

## నేడు జరిగే నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ భద్రత

### జిల్లా కేంద్రంలోని 16 పరీక్ష కేంద్రాల వద్ద 210 మంది పోలీసులతో పటిష్ట భద్రత జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, మే 03 (శ్రీచక్ర): ఆదివారం నీట్ యూజీ- 2025 పరీక్ష జరుగుతున్న సంధర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశాల మేరకు పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో 16 పరీక్షా కేంద్రాల వద్ద నీట్ పరీక్ష కు 210 మంది పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు. నీట్ పరీక్షకు మొత్తం 4, 466 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో పరీక్ష జరుగుతుందని చెప్పారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీసు అధికారిని నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బీ ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విధించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. నీట్ పరీక్షకు వెళ్ళే అభ్యర్థులకు ట్రాఫిక్ వల్ల ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని , పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కార్డియాలజీ విభాగం లో నూతన బెడ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

### దాత డాక్టర్ విజయ కృష్ణారెడ్డి రెడ్డిని అభినందించిన జిల్లా కలెక్టర్










కర్నూలు, మే 03 (శ్రీచక్ర); కర్నూలు సర్వ జన ఆస్పత్రి కార్డియాలజీ విభాగం లో 30 నూతన బెడ్లను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా శనివారం ప్రారంభించారు. గతంలో కార్డియాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా పనిచేసిన స్వర్గీయ డా.రామకృష్ణారెడ్డి కుమారుడు డా.విజయ కృష్ణారెడ్డి పది లక్షల రూపాయల తో కార్డియాలజీ విభాగానికి ఆధునిక సౌకర్యం గల 30 బెడ్స్ ను బహూకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా పేస్ మేకర్ వేయించుకున్న రోగులు, సర్జరీ లు చేయించుకున్న వారు మరియు గుండె సంబంధిత చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి పరామర్శించారు..వారికి జరిగిన ఆపరేషన్, అందుతున్న చికిత్స వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ రోగులకు అందిస్తున్న చికిత్స, అందుతున్న వైద్యసేవల వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. తదుపరి కార్డియాలజీ విభాగం క్యాత్ లాబ్ లో జరుగుతున్న యాంజియోగ్రామ్ సర్జరీని జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ సర్జరీ చేస్తున్న విధానాన్ని మానిటర్లో చూపించి కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ సీతారాములు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు. ×నాన్న జ్ఞాపకార్థం కొరకు ట్రస్ట్ పెట్టి సేవా కార్యక్రమాలు చేస్తా×విజయ హాస్పిటల్ అధినేత డాక్టర్ విజయ కృష్ణారెడ్డి వెల్లడిహాస్పిటల్ స్థాపకుడు స్వర్గీయ రామకృష్ణారెడ్డి పేరుతో ట్రస్టు పెట్టి సేవా కార్యక్రమాలు చేపడుతానని విజయ హాస్పిటల్ అధినేత డాక్టర్ విజయ కృష్ణారెడ్డి చెప్పారు. శనివారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కార్డియాలజీ వార్డుకు రూ. 10 లక్షలు విలువ చేసే అధునాతన మంచాలను జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, వైస్ ఛాన్సలర్ డా. చంద్రశేఖర్ చేతులు మీదుగా డాక్టర్ విజయ్ కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా విజయ హాస్పిటల్ అధినేత విజయ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నా తండ్రి స్వర్గీయ రామకృష్ణారెడ్డి బయాలజీ చీఫ్ గా చేసిన సేవలు మరువరానివని, 2000 సంవత్సరంలో విజయ హాస్పిటల్ లో స్థాపించారని చెప్పారు. విధులతోపాటు సేవ చేయాలన్న తపన తన తండ్రిగారిలో చూశానని అదే ఆలోచనతో ముందు ముందు రామకృష్ణారెడ్డి ట్రస్ట్ పెట్టి సేవా కార్యక్రమాలు చేస్తానని డాక్టర్ విజయ కృష్ణారెడ్డి చెప్పారు.

# క్యాజువల్, కంటింజెంట్, మస్టర్ రోల్ ఉద్యోగులకు రోజువారీ కనీస వేతన సవరణ:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మే 3 (శ్రీచక్ర): ప్రభుత్వంలోని వివిధ శాఖలు, సంస్థలు, కార్యాలయాలలోనూ మరియు సెమీ గవర్నమెంట్ విభాగాలు, శాఖల్లో పనిచేస్తున్న క్యాజువల్, కంటింజెంట్, మస్టర్ రోల్ ఉద్యోగులకు చట్ట ప్రకారం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి రోజువారీ కనీస వేతన సవరణ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కార్మిక శాఖ ఆధ్వర్యంలో రోజువారీ కనీస వేతన సవరణకు సంబంధించి వివిధ ఇంజనీరింగ్, ఇతర శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమలులో ఉన్న ఉత్తర్వుల మేరకు గతంలో ఉన్న వేతనాలను 5 శాతం పెంపు చేస్తూ 2025- 26 ఆర్థిక సంవత్సరానికిక్యాజువల్, కంటింజెంట్, మస్టర్ రోల్ ఉద్యోగులకు రోజువారీ వేతనాలను పెంచాలన్నారు. నైపుణ్యం లేని వారికి రోజుకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.497 లు, పట్టణ ప్రాంతాల్లో రూ.573 లు, మున్సిపల్ కార్పొరేషన్లలో రూ. 645 లు గా వేతనాలను నిర్ధారించామన్నారు. పాక్షిక నైపుణ్యాలు గల వారికి రోజుకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.563 లు, పట్టణ ప్రాంతాల్లో రూ.651లు, మున్సిపల్ కార్పొరేషన్ లోరూ. 728 లు గా వేతనాలను నిర్ధారించామన్నారు. నైపుణ్యం గల వారికి రోజుకు గ్రామీణ ప్రాంతాల్లో రూ. 662 లు, పట్టణ ప్రాంతాల్లో రూ. 761 లు, మున్సిపల్ కార్పొరేషన్ లో రూ.860 లు గా వేతనాలను నిర్ధారించామని కలెక్టర్ వివరించారు. ఆయా ఇంజనీరింగ్ శాఖలు, ఇతర సంస్థల్లో పనిచేసే వారి రోజువారీ వేతనాలకు సంబంధించి ఈ ఉత్తర్వులను పాటించాలని కలెక్టర్ ఆదేశించారు..×వివిధ వృత్తుల్లో ఉన్న వారితో ఆన్లైన్ పోర్టల్ ను రూపొందించాలిజిల్లాలో ఉన్న ఎలక్ట్రీషియన్ లు, ప్లంబర్ లు, కార్పెంటర్లు తదితర వృత్తుల్లో పనిచేసే వారి వివరాలు ఆన్లైన్ లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ అధికారులను ఆదేశించారు..ప్రజలకు సేవలు అందించడం తో పాటు ఆయా వృత్తుల్లో పని చేసే వారికి ఉపాధి కల్పించేందుకు ఈ పోర్టల్ ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.. జిల్లాలో ఆయా వృత్తుల్లో ఉన్న వారితో సమావేశాలు ఏర్పాటు చేసి, వారితో మాట్లాడి, పోర్టల్ లో వారిని రిజిష్టర్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ అధికారులను ఆదేశించారు..ఆన్లైన్ లో వీరి వివరాలు ఉంటే, ప్రజలకు అవసరమైనపుడు వీరికి ఫోన్ చేసి వారి సేవలను ఉపయోగించుకుంటారని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమిషనర్ సీతాలక్ష్మి, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజశేఖర్, డ్వామా పీడీ వెంకటరమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఈ ఈ,ఆర్ అండ్ బి ఈ ఈ,పంచాయతీ రాజ్ శాఖ డి ఈ, డి ఆర్ డి ఎ పి డి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ని విమర్శించే నైతిక హక్కు వైసిపి పేటీఎమ్ బ్యాచ్ కు లేదు,జాగ్రత్త...!,

### నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి, తాలుకా జెఎస్పి నాయకులు బి.సి.నాగరాజు వెల్లడి,



ఎమ్మిగనూరు,మే 3 (శ్రీ చక్ర):-ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేనాధినేత పవన్ కళ్యాణ్ మీద వైఎస్ఆర్సిపి నాయకుల చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎమ్మిగనూరు తాలుకా జనసేన పార్టీ ప్రధాన నాయకులు బి.సి.నాగరాజు తీవ్రంగా ఖండించారు. వైఎస్ఆర్సిపి నాయకులు సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది, సనాతన ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు ఏ వైఎస్ఆర్సిపి నాయకులకు లేదని తెలిపారు.శనివారం మండల ఆఫీసు ఆవరణలో ఎమ్మిగనూరు తాలూకా జనసేన పార్టీ ప్రధాన నాయకులు బి.సి.నాగరాజు మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే నైతిక,రాజకీయ విలువలు వైఎస్ఆర్సిపి నాయకులకు లేవని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో శాసనసభ్యులు, మంత్రులు వందల కొద్ది దేవాలయాల మీద, దేవుళ్ళ విగ్రహాల మీద దాడులు జరిగితే, విగ్రహాల తలే కదా విరిగింది వేరే విగ్రహాలు పెట్టిస్తాము, కాల్చింది రథమే కదా కొత్త రథం తయారు చేపిస్తామని సనాతన ధర్మాన్ని, హిందువులు మనోభావాలను కించపరిచేలాగా వ్యాఖ్యలు చేసిన వైయస్సార్సీపి నాయకులు మరిచిపోయారా అని ఎద్దేవా చేశారు. హిందూ దేవుళ్ళ మీద, సనాతన ధర్మం మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు ఈరోజు సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని తెలియజేశారు.అహోబిలం, శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమ కూల్చివేత గురించి కూడా పార్టీకి నివేదిక ఇచ్చామని తెలియజేశారు. తిరుపతిలో జరిగిన సంఘటన, సింహాచలంలో జరిగిన సంఘటన ల గురించి మొదటగా స్పందించిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని తెలిపారు. తిరుపతిలో జరిగిన సంఘటనలకు టీటీడీ బోర్డు చైర్మన్ నే భక్తులకు క్షమాపణలూ చెప్పమని డిమాండ్ చేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని గుర్తు చేశారు. సింహాచలంలో జరిగిన సంఘటన తెలిసిన వెంటనే పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి అక్కడ గాయపడిన భక్తులను పరామర్శించి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరిగిన సంఘటన గురించి కమిటీని ఏర్పాటు చేసి నివేదికను ఆలయ సిబ్బందికి తెలియచేయడం జరిగింది. మరి ఏ విధంగా కూటమి ప్రభుత్వము చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎక్కడ సంఘటన జరిగినా కూడా బాధ్యులైన వారిని ఉపేక్షించకుండా భక్తుల మనోభావాలను కాపాడుతూ తీసుకున్న నిర్ణయాలను హర్షించదగ్గ విషయాలని గుర్తు చేసుకోవాలని ఇవి ఏవి వైఎస్ఆర్సిపి నాయకులకు కనపడట్లేద అని ప్రశ్నించారు. కొద్ది రోజుల క్రితం కాశ్మీర్లో జరిగిన హిందువుల మీద ఉగ్రవాదులు కాల్పులు జరిపి 28 మంది హిందువులను కాల్చి చంపితే ఏ ఒక్క వైసీపీ నాయకుడు బయటికి వచ్చి స్పందించనప్పుడు, ఈరోజు సనాతన ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు వైయస్సార్సీపీ నాయకులకు లేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాశ్మీర్లో జరిగినటువంటి సంఘటనలకు వ్యతిరేకంగా ఎవరైతే ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన కుటుంబాలకు శాంతి చేకూరాలని, ఉగ్రవాదుల చర్యలను వ్యతిరేకిస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు మద్దతుగా నిలబడిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని గుర్తు చేశారు.మూడు రోజులు నిరసన కార్యక్రమాలను చేసింది జనసేన పార్టీ అని తెలియజేశారు. వైయస్సార్సీపీ పార్టీ లాగా, జగన్ మోహన్ రెడ్డి లాగ ముస్లిం, క్రిస్టియన్ సోదరుల ఓట్ల కోసము మత రాజకీయాలు చేసే వ్యక్తి పవన్ కళ్యాణ్ కాదని తెలియజేశారు. భవిష్యత్తులో ముస్లిం సోదరుల మీద కానీ, క్రిస్టియన్ సోదరుల మీద కానీ దాడులు జరిగిన బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని తెలియజేశారు.

# వాల్మీకి బోయలను ఎస్టీలుగా గురింపుకై డిప్యూటీ సీఎం కృషి చేయాలి..



**-డిప్యూటీ సీఎంకు 50లక్షల మంది వాల్మీకి బోయ ఓటర్లు అండగా ఉంటామం**

**-రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట కమిటీ అధ్యక్షులు , మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి బి. లక్ష్మన్న**

మంత్రాలయం, మే3, (శ్రీచక్ర) : వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించే దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ కృషి చేయాలనిమంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ బి లక్ష్మన్న విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ త్వరలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబు ను కలిసి వాల్మీకి బోయలను ఎస్టీలుగా గురించే విషయాలు చర్చిస్తామన్నారు. గత 40 సంవత్సరాలుగా వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని పోరాటం చేస్తున్నాము.1956 ముందు వరకు వాల్మీకి బోయాలందరూ ఎస్టీలుగా ఉండేవాళ్ళేన్నారు. 1956 ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం వాల్మీకులను విభజించి పాలించారన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి,వెస్ట్ గోదావరి ఐదు జిల్లాలలోని వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించి, మిగిలిన జిల్లాలలోని వాల్మీకి బోయలను బీసీ ం లుగా గుర్తించారని వారు పేర్కొన్నారు. ఇప్పటికీ వాల్మీకి బోయలు విద్యా , ఉద్యోగ , ఆర్థిక ,సామాజిక రాజకీయ రంగాలలో చాలా వెనుకబడి ఉన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కే పవన్ కళ్యాణ్ వాల్మీకి బోయల జీవితాలు బాగు చేయుటకు నడుం బిగించాలన్నారు. ప్రస్తుతం వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కేంద్రంలో పెండింగ్లో ఉందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట చెప్పి బిల్లు పాస్ అయితే 50 లక్షల మంది వాల్మీకి బోయల జీవితాలు బాగుపడతన్నారు.జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కే పవన్ కళ్యాణ్ కి 50 లక్షల మంది వాల్మీకి బోయ ఓటర్స్ అండగా ఉండి వారు రుణం తీర్చుకుంటామన్నారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాలలో అత్యధిక సంఖ్యలో వాల్మీకి బోయ ఓటర్లుఉన్నారని , చట్ట సభ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు ఓటమిలను నిర్ణయించేది వాల్మీకి బోయ ఓటర్లు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయల జాతి కొరకు త్యాగాలు చేయుటకు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బి.వి రవిచంద్ర, మిడిల్ దీన్నే రాగు, బి వరప్రసాద్, బి రాఘవేంద్ర, వన్నూరి, జి వెంకటేష్, అడవిరాగు, గిడ్డయ్య, ఎం రామకృష్ణ, మరియు వాల్మీకి బోయ నాయకులు పాల్గొన్నారు

## గైనకాలాజిస్ట్ డాక్టర్ రూప ఉద్యోగ రాజీనామా ఆమె స్థానంలో చిన్న పిల్లలు డాక్టర్ డోమ్ ప్రియా రావు

కోట మే 3(శ్రీచక్ర):కోటమండలంలోనిస్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో గైనకాల జిస్ట్ గా రెండు సంవత్సరాలనుండి విధులు నిర్వహించడం జరిగింది .అయితే శనివారంఆమెఉద్యోగానికిరాజీనామా చేయడం జరిగింది. అయితే రాజీనామా పత్రాలను ఫ్యాక్స్ ద్వారా సంబంధిత పై స్థాయి అధికారులుకు పంపినట్లు జరిగింది. ప్రస్తుతం ఆమె స్థానంలో అక్కడే చిన్న పిల్లలు డాక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ పి.డోమ్ ప్రియా రావు బాధ్యతలు చేపడుతున్నట్లు తెలిసింది.

## కేశవరం వెల్ఫేర్ అసిస్టెంట్ 1.50 లక్షలు స్వాహా..,

### అఘమేఘాల మీద నగదును అప్పగించిన కుటుంబసభ్యులు..,

### ఇలాంటి వెల్ఫేర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలి..,


కోట మే 3 (శ్రీ చక్ర) : కోట మండలం కేశవరం సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా విధులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లను మంజూరు చేసే సందర్భంలో పలువురు కు చెందిన మిగిలిన 1.50 లక్షల రూపాయల నగదును వెల్ఫేర్ అసిస్టెంట్ స్వాహా చేశారు.దీనితో స్థానిక టీడీపీ నాయకులు చాపల శ్రీనివాసులు సమక్షంలో వెల్ఫేర్ అసిస్టెంట్ స్వాహా చేసిన నగదు ను కుటుంబసభ్యులు ద్వారా సచివాలయంలో అప్పగించినట్లు తెలిసిందే.అయితే పలువురు గ్రామస్థుల సమాచారం మేరకు గతంలో కూడా పెన్షన్ కొంతమంది కి ఇవ్వకుండా ఇలాగే చేస్తున్నారని వాపోయారు.ప్రభుత్వం అందించే పింఛన్ల నగదును బాధ్యతారహితంగా వినియోగించడం సరికాదని గ్రామస్థులు చెప్తున్నారు. ఇలాంటివారిని విధులు నుండి తొలిగించేవిధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని స్థానికుల సమాచారం.

## ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులుగా ఎం ఎన్ వి ప్రసాద్





రామచంద్రాపురం, మే 3 (శ్రీచక్ర)ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా ఎం ఎన్ వి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం రామచంద్రపురంలో కోనసీమ జిల్లా సర్వసభ్య సమావేశము ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కే స్వాతిప్రసాద్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి సోమసుందరం తదితర నాయకులు పాల్గొని ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షునిగా ఎం ఎన్ వి ప్రసాద్ ఏకగ్రీవం కాగా ఉపాధ్యక్షులుగా బోడపాటి వరప్రసాద్, కోసూరి అప్పారావు,లంకలపల్లి పణికుమార్ లు ప్రధాన కార్యదర్శిగాకాటే భీమశంకరం, కోశాధికారిగా యం.వి . అబ్బాస్ ,సహాయ కార్యదర్శులుగా యం.వి దుర్గప్రసాద్, ఏడిద దొరబాబు డి. రాఘవేంద్ర నాయుడు , ముదునూరి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా నుండి కార్యనిర్వహక కార్యదర్శి గా పెరవలి వెంకటేశ్వరరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎం ఎన్ వి ప్రసాదుకు శంకుచక్రనామాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఈసంధర్బంగా పూలమాలువేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.



## జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి ఉపాధి పని కల్పిస్తున్నాం.. ఏపీవో లక్ష్మన్న..

- పనికి తగ్గట్టుగా వేతనాలు...
- వెల్దుర్తి మండలంలో రాజకీయాలకు అతీతంగా ఉపాధి పనులు



వెల్దుర్తి మే 03 (శ్రీ చక్ర) : మండలంలోని అన్ని గ్రామాలలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలికి పనులు కల్పిస్తున్నామని ఏపీవో లక్ష్మన్న తెలిపారు. శనివారం శ్రీ చక్ర ప్రతినిధితో మాట్లాడుతూ... ప్రతి ఉపాధి కూలికి 307 రూపాయలు వచ్చే విధంగా ఉపాధి కూలీలకు రావాలని టి ఏ లకు ఆదేశించారు. ప్రతి ఉపాధి కూలికి పనికి తగ్గట్టుగా వేతనాలు అందుతున్నాయని తెలిపారు. మండలంలో ఎక్కడ కూడా ఉపాధి పనులలో అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెల్దుర్తి మండలంలో పండ్ల తోటల పెంపకం పై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ నందు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రతి ఉపాధి కూలికి పనులు కల్పిస్తున్నారని తెలిపారు. వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ నందు జోరుగా ఉపాధి పనులు కల్పిస్తున్నామని తెలిపారు. ఉపాధి కూలీలకు అందరికీ పనులు కల్పించి, పనికి తగ్గట్టుగా వేతనాలు కల్పించడంతోపాటు వలసలు నివారణ దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నామని మండల ఏపీవో వెల్లడించారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### అఖిలభారత రైతు కూలీ సంఘం డిమాండ్





రామచంద్రపురం,మే 3( శ్రీచక్ర) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దళారీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అరికట్టి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అఖిల భారత కూలి సంఘం ప్రభుత్వం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమ శంకరం, పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాలకు కల్లాల్లో నిలువ ఉన్న ధాన్యం, ఇంకా కోత కొయ్యవలసిన పంట తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు . ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో మబ్బులు, ఉరుములు, చినుకులు వల్ల రైతు గుండెల్లో గుబులు పుట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల తడిసిపోవడం జరిగిందని అన్నారు .దళారీలు వడ్లలో తేమశాతం ఉందని, ఉందని కుంటి సాకులతో 75 కిలోల బస్తాను 1550 రూపాయలకు ధాన్యం కొనుగోలుదారులు, సిబ్బంది దోచుకోవడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. రైస్ మిల్లర్స్ సిండికేట్ గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారని. 2024-2025 సంవత్సరం ఖరీఫ్ లో ప్రభుత్వం కనీస మద్దతు ధర 2,300 రూపాయలుగా నిర్ణయించిందని. 2025-2026 మద్దతు ధర2,300 రూపాయలు ఉందని. రాష్ట్రంలో 75 కిలోల బస్తాకు 1725 రూపాయలుగా మద్దతు ధర గా ప్రభుత్వమే నిర్ణయించిందని. వాతావరణం అనుకూలంగా లేదని ఉద్దేశంతో 75 కిలో బస్తాకు 175 రూపాయలు రైతు దగ్గర నుంచి దోచుకోవడానికి దళారీలు చూస్తున్నారని ధ్వజమెత్తారు. చిన్న, సన్న కారు రైతులు మార్కెట్లో నిలువు దోపిడికి గురవుతున్నారని. ఇంకా కొయ్యల్సిన పంట 50 శాతం, కల్లాల్లో నిల్వ ఉన్న పంట 50 శాతం ఉండటంతో రైతులు తీవ్రంగా నష్టపోయి లబోదిబోమంటున్నారని అన్నారు. రైతులకు సరైన అవగాహన లేక ఈ క్రాఫ్ లో జాయిన్ అవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర లభించక అనేక ఇబ్బందులకు రైతులు గురవుతున్నారని అన్నారు. రైతు రాజ్యమే తమ లక్ష్యమని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఉమ్మడి కూటమి ప్రభుత్వం నేడు రైతులను పట్టించుకోవడంలేదని అన్నారు. జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై అధికారులు వ్యవసాయ రంగాన్ని దళారులకు వదిలేసారని. తక్షణమే ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధర ప్రకటించి , ఆర్బీకే ల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పీపి సీలు ద్వారా కొనుగోలు చేయాలని అన్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా, ఏ ఒక్క రైతు దళారీలు చేత నమ్మి మోసపోకుండా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అన్నారు

# 2027 గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించుకుందాం

### . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ





రామచంద్రపురం,మే 3 (శ్రీచక్ర)2027 లో రానున్న గోదావరి పుష్కరాలను ఘనంగా క్షేమంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు అధికారులకు సూచించారు.ఈమేరకు శనివారం మధ్యాహ్నం రామచంద్రాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాలలో ఉన్న పుష్కర ఘాట్ల లో మరమ్మత్తులు వసతుల కల్పనపై రామచంద్రాపురం ఆర్డీవో దేవరకొండ అఖిల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోగేశ్వరరావు మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ రానున్న గోదావరి పుష్కరాలను ఘనంగా, క్షేమంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పుష్కర ఘాట్లలో ఏర్పాటు చేయాలన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో పుష్కర ఘాట్ లను పరిశీలించి తమ శాఖల పరిధిలో కల్పించాల్సిన వసతులపై ఓ అంచనాకు రావాలన్నారు. పుష్కర ఘాట్లు మరమ్మత్తులు, వసతుల కల్పనపై అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో మరో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షిస్తామన్నారు.ఆర్డీవో దేవరకొండ అఖిల మాట్లాడుతూ రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో కే గంగవరం మండలంలో 14, కపిలేశ్వరపురం మండలంలో 8 పుష్కర ఘాట్లు ఉన్నాయన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని ప్రజలు పుష్కర పుణ్య స్నానాల కోసం ఇతర జిల్లాలకు వెళ్లకుండా ఇక్కడే అవసరమైన వసతులు కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులందరూ వారి పరిధిలో గల పుష్కర ఘాట్లకు వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కల్పించాల్సిన వసతులు, ఏర్పాట్లపై అంచనాలు తయారు చేయాలన్నారు. అంచనాలు త్వరగా తయారుచేసి ఆర్డీవో కార్యాలయానికి అందజేస్తే వాటిని క్రోడీకరించుకొని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.దీంతో త్వరితగతిన అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. అధికారులందరూ ప్రజా ప్రతినిధులతో చర్చించి అంచనాలు తయారు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం ,కపిలేశ్వరపురం కే గంగవరం ఎంపీడీవోలు చిన్నారావు ,శ్రీనివాస్, రెవెన్యూ ఇరిగేషన్ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ ఫిషరీస్ ఫైర్ డిపార్ట్మెంట్ల. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**హెల్త్ కార్డులు పునర్దించి,అర్హులకు అక్రిడేషన్లు మంజూరు**
**ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్టులే**
**జర్నలిస్టుల స్థితిగతులు మారుస్తాం**
**జర్నలిస్టుల పిల్లలకి విద్యాసంస్థల్లో 50 శాతం రాయితీకి కృషి**
**ఏపీయూడబ్ల్యూజే మహాసభలో మంత్రి సుభాష్**









రామచంద్రాపురం,మే 3 ( శ్రీచక్ర) ప్రభుత్వానికి -ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రేయింబవళ్లు పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, వారికి ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఏపీయూడబ్ల్యూజే ) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మహాసభ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షుడు కే .స్వాతి ప్రసాద్ అధ్యక్షతన శనివారం రామచంద్రపురంలో జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మంత్రి సుభాష్ మాట్లాడారు. తొలుత పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల స్థితి, గతులు మారేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జర్నలిస్టుల రక్షణ కోసం జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో హై పవర్ కమిటీ ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తామన్నారు. అలాగే హెల్త్ కార్డులు పునరుద్దించటంతో పాటు, అర్హులైన వారికి అక్రిడిటేషన్లు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అందేలా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందని, త్వరలోనే ఇళ్ల స్థలాలు అందజేస్తామన్నారు. జర్నలిస్టుల కష్టాలు తనకు తెలుసని, సరైన వేతనాలు లేకున్నా, కేవలం గౌరవం కోసం పనిచేసే జర్నలిస్టులు ఉన్నారన్నారు. జర్నలిస్టులు వాస్తవాలు రాయడంలో ముందుండాలని, కల్పితాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుల ఆరోగ్య రక్షణ కోసం రామచంద్రపురంలో త్వరలోనే రామచంద్రపురంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఐజేయు జాతీయ కార్యదర్శి డి సోమ సుందర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు వేతన చట్టం అమలు చేయాలని, దాడులు జరగకుండా పటిష్ట రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడుల విషయమై ప్రపంచంలోని 180 దేశాల్లో పోలిస్తే మన దేశం 151 వ స్థానంలో ఉండడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల వేతన చట్టం 1955లో తీసుకొచ్చినప్పటికీ నేటికీ అమలు కాలేదన్నారు. ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణ కోసం పాలక పక్షాలు కృషిచేసి చత్తీస్గఢ్ రాష్ట్రనీ తరహా చట్టాలు తీసుకురావాలన్నారు. జర్నలిస్టులకు వృత్తి భద్రత, కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కే స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిలబడి, అన్ని విధాలుగా సహకరిస్తున్న మంత్రి సుభాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంపట్ల మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే కోనసీమ జిల్లా రామచంద్రపురం శాఖ ఆధ్వర్యంలో మంత్రి సుభాష్ ను ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మండేలా శ్రీరామమూర్తి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎంపీపీ అంబటి భవాని, తదితరులు జర్నలిస్టులు ఉద్దేశించి సభలో మాట్లాడారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు, పాల్గొన్నారు.

## కర్నూలులో 13 నుండి రాష్ట్ర స్థాయి ఉషూ పోటీలు - పోటీల లోగో ను ఆవిష్కరించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ. వెంకటేష్

కర్నూలు స్పోర్ట్స్, మే 3 (శ్రీచక్ర) :జిల్లా ఉషూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13,14వ తేదీలలో బి.క్యాంపులోని టి.జి. లక్ష్మి వెంకటేష్ కళ్యాణ మండపంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, ఉషూ పోటీలకు సంబంధించిన లోగోను మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడంలో కర్నూలు జిల్లా ముందుంటుందని అన్నారు. అందులో భాగంగా ఈ నెల 13,14 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు తమ వంతు సహకారాలు ఉంటుందన్నారు. జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పోటీలు టీజీవి టీజీబీ స్పోర్ట్స్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా తైక్వాందో సంఘం ప్రతినిధులు సతీష్ కుమార్, వీరేష్ బాబు, మాస్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇక చకచకా అమరావతి పనులు

విజయవాడ, మే 3,ఏపీ రాజధాని అమరావతి ప్రాధాన్యత, ప్రత్యేకత, నిర్మాణంపై సాక్షాత్తూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన కీలక వ్యాఖ్యలివి. ప్రధాని చేసిన ఈ వ్యాఖ్యలతో ఏపీకి ఒక భరోసా, రాజధాని కల సాకారమైందన్న ఒక నమ్మకం కలిగినట్లు అయింది. రాజదాని అమరావతి నిర్మాణాన్ని మనం చెయ్యాలి?మనమే చెయ్యాలని మోదీ నొక్కిమరీ చెప్పారు. అంటే ఏపీలో ఇప్పుడున్నది కూటమి ప్రభుత్వం. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పాడ్డాయి.కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉంది. దీంతో రాజధాని నిర్మాణానికి పూచికపుల్లంతా అడ్డుకూడా రాదనేది మోదీ మాటలను బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నిర్మాణానికి కావాల్సిన నిధులిచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. కావాల్సిందల్లా రాజధాని నిర్మాణం..అదీ కేంద్రం సహకారంతో ఏపీలోని కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని మోదీ స్పష్టంగా చెప్పకనే చెప్పారన్నారు.వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చుంటే ఏంటి అన్నట్లుగా?కేంద్రంలో మోదీ సర్కార్ ఉండడంతో ఇక రాజధాని అమరావతి నిర్మాణానికి ఎవరూ అడ్డుపడరని..ఏదీ అడ్డు రాదని?చక చకా రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మించుకోవాలని ఫుల్ పవర్స్ ఇచ్చేశారు ప్రధాని మోదీ. 2019 ఎన్నికల్లో జగన్ సీఎం కావడంతో అమరావతి నిర్మాణానికి ఒక్కసారిగా బ్రేకులు పడ్డాయి. మూడు రాజధానుల అంశాన్ని జగన్ తెరపైకి తేవడంతో అప్పటివరకున్న అమరావతి తెరమరుగైంది.సీన్ కట్ చేస్తే ఏపీలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో రాజధాని అమరావతిపై ఐదుకోట్ల ఆంధ్రుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. మరోసారి ప్రధాని మోదీ అమరావతి పునర్నిర్మాణ పనులను



ప్రారంభించడంతో..ఐదు కోట్ల ఆంధ్రులు కన్న కలలు ఎట్టకేలకు సాకారం కాబోతున్నాయి. ఉమ్మడి ఏపీ విభజన తర్వాత ఇన్నాళ్లూ రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఏపీకి ఇప్పుడొక రాజధాని అనేది ఖరారైంది. దీంతో ఆంధ్రుల కలల రాజధాని అమరావతి తిరిగి పురుడు పోసుకుంది. అనేక సవాళ్లు, పోరాటాల మధ్య అమరావతి పునరుజ్జీవం పొందింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి రాజధాని అమరావతి బాటలు వేయనుంది.ప్రధాని మోదీ రాకతో అమరావతి 2.0 మొదలైంది. ఏపీ రాష్ట్రంలో నవశకం మొదలైందనే చెప్పాలి. అమరావతి నిర్మాణ పనులను ఏకకాలంలో చేపట్టేలా దాదాపు 77,250 కోట్లతో అంచనాలు సిద్ధం చేసింది కూటమి ప్రభుత్వం. ఇదే క్రమంలో 49వేల కోట్ల పనులకు ఇప్పటికే టెండర్లను ఖరారు చేసింది. దీంతో రాజధాని నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తోంది. ఎట్టిపరిస్థితుల్లోనూ వీలైనంత తొందరగా పని పూర్తి చేయాలని ఫిక్సయ్యింది.ఇదే సమయంలో రాజధాని అమరావతికి రైలు సౌకర్యం కల్పించేందుకు రైల్వే బోర్డు కూడా అంగీకారం తెలుపుతూ 2వేల 47కోట్లను మంజూరు చేసింది. ఎర్రుపాలెం-నంబూర్ మధ్య 56.53 కి.మీ. మేర రైల్వే లైన్ రానుంది. అదేవిధంగా 189.4 కి.మీ. పొడవున అమరావతి అవుటర్ రింగ్ రోడ్ ను 16,310 కోట్లతో చేపట్టేందుకు కేంద్రం ఆమోదించింది. దీనికి సంబంధించిన ఖర్చును భరించేందుకు కేంద్రం ముందుకొచ్చింది.మొత్తానికి కేంద్రం సహకారంతో అమరావతి నిర్మాణ పనులు చకచకా సాగిపోనున్నాయి. దీంతో ఏపీ రాజధాని అమరావతి కల అతి త్వరలోనే సాకారం కాబోతుంది. మరో మూడు, మూడున్నరేళ్లలో అమరావతి ఓ అందమైన రూపాన్ని సంతరించుకోనుంది. దీని కోసం ఐదు కోట్ల ఆంధ్రులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

## అమరావతిపైనే బాబు కోటి ఆశలు

విజయవాడ, మే 3, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలల రాజధానికి మరి కొద్ది క్షణాల్లో శంకుస్థాపన జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి వచ్చి మరీ పాల్గొంటున్నారు. ముందుగా సేకరించిన 33 వేల ఎకరాలకు తోడు మరో 44 వేల ఎకరాలను సేకరించి దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఇందుకోసం ఎంతదూరమైనా వెళ్లేందుకు ఆయన సిద్ధపడుతున్నారు. విమర్శలను సయితం పక్కన పెట్టి రాజధాని నిర్మాణం పూర్తయితే వచ్చేకిక్కు కోసం ఆయన వెయిట్ చేస్తున్నారు. తాను హైదరాబాద్ లో సైబరాబాద్ ను డెవలెప్ చేసినప్పుడు వచ్చిన ఇమేజ్ కు మించి అమరావతి నిర్మాణంతో రావాలని నాయుడుగారు భావిస్తున్నారు. అందుకోసం లక్షల కోట్ల రూపాయలను వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు. తొలిదశలోనే దాదాపు నలభై మూడు వేల కోట్ల రూపాయల విలువైన పనులకు నేడు శంకుస్థాపన జరగుతుంది. ఇంకా రాజధాని ప్రాంతంలో నవనగరాల నిర్మాణంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తే చాలు ఇక తన జీవితం చరితార్థమవుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే వందలకోట్ల రూపాయలు వెచ్చించి ఇంత ఆర్భాటంగా చంద్రబాబు నాయుడుఅమరావతి రాజధాని పనులకు శంకుస్థాపన మళ్లీ చేయనున్నారు. దీనికి రీ లాంచింగ్ అని పేరు పెట్టినా అమరావతికి హైప్ తెచ్చేందుకే మరోసారి శంకుస్థాపనలు చేయిస్తున్నారన్నది వాస్తవం. . దాదాపు డెబ్బయి ఏడు ఎకరాలు ఒక్క రాజధానిలో ఉండటంతో పాటు విజయవాడ, గుంటూరు నగరాలను కలిపితే ఇక ఏపీకి తిరుగుండదని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అప్పుడు పెట్టుబడుల కోసం తాము కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేదని, వాటంతట అవే వచ్చిపడతాయన్న నమ్మకంతో ఏపీ సీఎం ఉన్నారు. మరోవైపు వీలయినంత త్వరగా కేంద్ర ప్రభుత్వ సంస్థలను కూడా ఏర్పాటు చేసే విధంగా సహకరించాలంటూ నేడు మోదీని చంద్రబాబు నాయుడు కోరనున్నారు. ఇప్పటకే కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి అనేక ప్రముఖ సంస్థలు ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరనున్నారు. దీంతో పాటు రైతులు ప్లాట్లుగా ఇచ్చిన భూమి పోగా ప్రభుత్వానికి భారీగా వేలాది ఎకరాలు మిగలనున్నాయి. ఈ మిగిలిపోయిన ఎకరాలను వేలం వేసినా రాజధాని నిర్మాణం కోసం చేసిన ఖర్చు వెనక్కు తిరిగి వస్తుందని చంద్రబాబు అంచనా. అందుకే తెగించి ఆయన ఈ నిర్ణయం తీసుకునట్లే కనపడుతుంది. వేగంగా రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసిన తర్వాత తనకు ఇంకేమీ ఆశ మిగలదని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అంటే ఆయన అమరావతి నిర్మాణాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో అర్థమవుతుంది. రాజధాని అమరావతి పూర్తయిన తర్వాత తనను తెగిడిన వాళ్లు కూడా ఖచ్చితంగా పొగుడ్తారని ముందుకు చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది తెలియాలంటే మరో మూడేళ్ల కాలం వెయిట్ చేయాల్సిందే.

## అధ్యాత్మికత కంటే ఆదాయంపైనే అధికారులు దృష్టి

విజయవాడ, మే 3, ఏపీ దేవాదాయ శాఖను దేవుడే రక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. భక్తి విశ్వాసాలను కాపాడాల్సిన దేవాదాయ ధర్మాదాయ శాఖలో అధ్మాత్మికత కంటే ఆదాయంపైనే అధికారులు దృష్టి సారిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో సాగాల్సిన పాలనను ఇంఛార్జిలకు అప్పగించడం వెనుక మతలబు ఏమిటో తెలియాల్సి ఉంది.ఏపీ దేవాలయాల్లో వరుస ప్రమాదాల్లో భక్తులు ప్రాణాలు కోల్పవడానికి దేవాదాయ శాఖకు సరైన సారధి లేకపోవడమేననే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో గత కొన్నేళు ్లగా ఇంఛార్జిలతో దేవాదాయ శాఖను నడిపించడమే సమస్యకు మూల కారణంగా కనిపిస్తోంది.దేవుడి దర్శనాలకు వచ్చిన భక్తులు ప్రమాదాల్లో మరణిస్తున్న ఏపీ దేవాదాయ శాఖలో మాత్రం చలనం రావడం లేదు. ప్రమాదాలపై విచారణ కమిటీలు వేసి చేతులు దులుపుకోవడం మినహా దేవాదాయ శాఖను ప్రక్షాళన చేసే ప్రయత్నాలు మాత్రం జరగడం లేదు.సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో భక్తులు చనిపోవడం అందరిని కలిచి వేసింది. రాష్ట్రంలోని ఏ గ్రేడ్ దేవాలయాల్లో ఒకటైన సింహాచలం దేవస్థానానికి ఇప్పటి వరకు పూర్తి స?థాయి ఈవో లేరు. సింహాచలం దేవస్థానానికే కాదు ఏపీ దేవాదాయ శాఖకు కూడా పూర్తి స్థాయి కమిషనర్ లేరు.రాష్ట్రంలో అత్యంత కీలకమైన దేవస్థానాల్లో సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఒకటి. ప్రస్తుతం దేవాదాయ శాఖ కమిషనర్గా ఉన్న రామచంద్రమోహన్ కూడా గతంలో అక్కడ ఈవోగా పనిచేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రి, శ్రీకాళహస్తి, అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, సింహాచలం వంటి ఆలయాలకు దేవాదాయ శాఖలో సీనియర్లుగా ఉన్న అధికారులను ఈవోలుగా నియమిస్తారు.స్వతంత్ర సంస్థగా ఉన్న టీటీడీకి మాత్రమే ప్రస్తుతం ఐఏఎస్ అధికారి ఈవోగా ఉన్నారు. ఏడు ప్రధాన ఆలయాల్లో ద్వారకాతిరుమల, కనకదుర్గమ్మ ఆలయాలకు తప్ప సింహాచలం, అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాలకు రెవెన్యూ అధికారులే ఈవోలుగా ఉన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ఆలయాలను దేవాదాయ శాఖ అధికారులు ఆదాయ వనరులుగా మార్చేసుకున్నారనే విమర్శలు ఉన్నాయి.దేవాదాయ శాఖ కమిషనర్లుగా ఐఏఎస్ అధికారుల్ని నియమిస్తే అక్రమాలు సాగవనే ఉద్దేశంతోనే వారిని నియమించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.సింహాచలంలో వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతారని తొలుత జీవో విడుదల చేశారు. ప్రధాని పర్యటన, అమరావతి రాజధానిలో కార్యక్రమాల నేపథ్యంలో చివరి నిమిషంలో ముఖ్యమంత్రి సింహాచలం పర్యటన రద్దు అయ్యింది. ఆయన స్థానంలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న ఆనం సింహాచలం చందనోత్సవానికి హాజరు కాలేదుదేవాదాయ శాఖకు కమిషనర్ నియామకం విషయంలో కొందరు చక్రం తిప్పారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ శాఖకు మంత్రిగా ఆనం రాంనారాయణ రెడ్డి ఉన్నా, ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఓ మంత్రి ఓఎస్డీ దేవాదాయ శాఖలో ఇంచార్జి కమిషనర్ నియామకంలో చక్రం తిప్పారనే ఆరోపణలు ఉన్నాయి. ఐఏఎస్ అధికారులతో సాగాల్సిన పాలనా వ్యవహారాలు ఇంచార్జితో సాగడం వెనుక బడా నేతల స్కెచ్ ఉందనే ఆరోపణలున్నాయి.దేవాదాయ శాఖ పరిధిలో కోట్లాది రుపాయల ఆస్తులు, భూములు ఉంటాయి. వీటన్నింటి సంరక్షణ బాధ్యతలు కమిషనర్ చేతుల్లోనే ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భూములు వివాదాల్లో ఉన్నాయి. కోర్టు తీర్పులు ఉన్నా అన్యాక్రాంతమైన భూముల్ని స్వాధీనం చేసుకునే విషయంలో దేవాదాయ శాఖ చోద్యం చూస్తోంది.ప్రభుత్వానికి పెద్ద సంఖ్యలో దేవాదాయ భూముల అన్యాక్రాంతం అవుతున్న ఘటనలపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ ఫిర్యాదులను పర్యవేక్షించే అధికారులు వాటిని పరిష్కరించకుండా అడ్డు పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల్ని తమ చెప్పు చేతుల్లో ఉంచుకుని చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.దేవాదాయ శాఖలో ఇంచార్జిలకు బాధ్యతలు అప్పగించిన తర్వాత పలు వివాదాస్పద భూముల వ్యవహారాలు తెరపైకి వచ్చాయి. విజయవాడలో వందల కోట్ల ఖరీదు చేసే దుర్గగుడి ఆలయ భూములను కారుచౌకగా యాభై ఏళ్లకు లీజుకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అభ్యంతరం చెప్పడంతో ఆ ఫైల్ నిలిచిపోయింది. ఈ భూముల వ్యవహారంలో ప్రభుత్వ పెద్దల ఒత్తిడి ఉందనే ఆరోపణలు ఉన్నాయి.విజయవాడ పటమటలో ఉన్న నల్లూరి వారి సత్రంకు చెందిన ఫంక్షన్ హాల్, వెంకటేశ్వర స్వామి ఆలయాలను స్వాధీనం చేసుకోవాలని ఏపీ హైకోర్టు 2022లో ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటికీ అవి అమలు కాలేదు. ఈ వ్యవహారంలో అర్చకులు మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి ఎలాంటి వివాదం లేదని కలెక్టర్‌కు నివేదిక ఇచ్చారు. ట్రస్టీలతో కుమ్మక్కై దేవాదాయ శాఖ అధికారులు ఈ నివేదిక ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అర్చకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.విజయవాడ పటమటలో ఉన్న గోవిందరాజులు ఈనాం ట్రస్టుకు చెందిన భూముల్ని లీజు దారుడు జాతీయ బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.100కోట్ల రుణం తీసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖకు దానపత్రం రాసిన భూముల్ని బ్యాంకులో తాకట్టు పెట్టిన వ్యవహారంపై దేవాదాయ శాఖ అధికారులు నోరు మెదకపడం లేదు. బ్యాంకు అధికారులు కూడా ఫిర్యాదు చేయకు పోవడం అనుమానాలకు తావిస్తోంది.లక్షల ఎకరాల భూములతో కోట్లాది రుపాయలు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నా వాటిని సంరక్షించడం కంటే అయినకాడికి సొమ్ము చేసుకుందామనుకునే ధోరణి దేవాదాయ శాఖ ఉద్యోగుల్లో కనిపిస్తోంది.దేవాదాయశాఖలో కమిషనర్గా ఉన్న ఎస్.సత్యనారాయణను బదిలీ చేసిన తర్వాత ఐఏఎస్ అధికారిని ఆ పోస్టులో నియమించలేదు. అదనపు కమిషనర్-2గా ఉన్న రామచంద్ర మోహన్‌కు ఇన్‌చార్జి కమిషనర్గా బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రంలో ప్రధాన దేవాలయమైన కనకదుర్గ ఆలయానికి కూడా ఆయనే ఇన్‌చార్జి ఈవోగా ఉన్నారు.దేవాదాయ శాఖలో 11 ఆర్జేసీ పోస్టులున్నాయి. డైరెక్టుగా డిప్యూటీ కమిషనర్ల నియామకం చేపట్టి, అసిస్టెంట్ కమిషనర్లకు డిప్యూటీ కమిషనర్లుగా పదోన్నతులు కల్పిస్తే.. తర్వాత రెండేళ్లకు వాళ్లకు ఆర్జేసీగా పదోన్నతులు లభిస్తాయి. ప్రస్తుతం దేవాదాయ శాఖలో భ్రమరాంబ, సత్యనారాయణమూర్తి, త్రినాథ్‌రావు, చంద్రశేఖర్ ఆజాద్ మాత్రమే రెగ్యులర్ ఆర్జేసీలు.రీజినల్ జాయింట్ కమిషనర్‌లలో భ్రమరాంబ, సత్యనారాయణమూర్తి ఈ ఏడాది, త్రినాథ్‌రావు, ఏడీసీ చంద్రకుమార్ వచ్చే జనవరిలో పదవీవిరమణ చేస్తారు. మిగిలిన ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్ పై గతంలో ఏసీబీ దాడులు జరిగాయి.విశాఖపట్నంలోని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున క్యూలైన్ పై గోడ కూలి ఏడుగురు మృతి చెందడానికి గల కారణాలపై విచారణ జరిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది.దుర్ఘటన అనంతరం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రూ.300 దర్శన మార్గం ప్రవేశ ద్వారం నుంచి సుమారు 200 మీటర్ల దూరంలో బస్టాప్ సమీపంలోని కొండపై గోడ కూలింది.పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీలో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ) ఆకే రవికృష్ణ, ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఇరిగేషన్) ఎం.వెంకటేశ్వర్రావు సభ్యులుగా ఉంటారు.ఈ ఉత్తర్వులు జారీ చేసిన 72 గంటల్లోగా కమిటీ తన ప్రాథమిక నివేదికను సమర్పించాలని, 30 రోజుల్లోగా పరిశోధనలు, సిఫార్సులతో కూడిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వైఎస్ భారతి స్కూల్ గురించి తెలుసా

కడప, మే 3, పులివెందుల ప్రాంతంలో వెంకటప్ప స్కూలు చాలా ఫేమస్. వెంకటప్ప.. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి గురువు. వెంకటప్పపై గౌరవంతో దీన్ని ఏర్పాటు చేశారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో.. వైఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ పాఠశాలను జగన్ 2007-08 విద్యా సంవత్సరంలో ప్రారంభించారు. ఈ పాఠశాల పులివెందులలోని భాకరాపురం వైఎస్ జగన్ ఎస్టేట్‌లో 15 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. అత్యాధునిక వసతులతో దీన్ని నిర్మించారు. వైఎస్ భారతి ఈ పాఠశాల కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్నారు. పాఠశాలలో అర్హులైన పేద విద్యార్థులందరికీ ఉచితంగా విద్య, దుస్తులు, పుస్తకాలు, ఇతర ఫీజులను వైఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించారు. దీనికి భారీ స్థాయిలో స్పందన వచ్చింది. ఈ పాఠశాలను వైఎస్ రాజశేఖర రెడ్డి గురువు వెంకటప్ప జ్ఞాపకార్థంగా స్థాపించారు. పేద, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేశారు. ఈ పాఠశాల 2007-08 విద్యా సంవత్సరం నుండి కార్యకలాపాలు ప్రారంభించింది.వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పాఠశాల నడుస్తోంది.

ప్రత్యేకతలు..ఇది ఇంగ్లీష్ మీడియం పాఠశాల.

పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్య, ట్యూషన్ ఫీజు, పరీక్ష ఫీజు, యూనిఫాం, పుస్తకాలు అందిస్తారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న స్థానిక పిల్లలు ప్రవేశానికి అర్హులు.

ఈ పాఠశాలలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఇందులో 46 తరగతి గదులు, ఒక లైబ్రరీ, ఒక సైన్స్ ల్యాబ్, ఒక యాక్టివిటీ రూమ్ ఒక రీడింగ్ హాల్, ఒక ఆడియో విజువల్ రూమ్ ఉన్నాయి.విద్యార్థుల రాకపోకల కోసం రెండు బస్సులు అందుబాటులో ఉన్నాయి.పాఠశాలలో కంప్యూటర్ విద్యను కూడా అందిస్తారు.

విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.ఆంగ్లంలో ప్రత్యేక వేసవి శిక్షణ కూడా ఇస్తారు.

పాఠశాల కరస్పాండెంట్ వైఎస్ భారతి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తారు. నెలలో రెండుసార్లు పాఠశాలను సందర్శిస్తారు.

ఈ పాఠశాల ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కు అనుబంధంగా ఉంది.ఇది కో-ఎడ్యుకేషనల్ (బాలురు, బాలికలు కలిసి చదువుకునే) పాఠశాల.

పూర్తి వివరాలు..

స్థలం- భాకరాపురం, పులివెందుల, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 516390

విస్తీర్ణం- 15 ఎకరాలు

మౌలిక సదుపాయాల వ్యయం రూ.5 కోట్లు

తరగతులు- ప్రాథమిక, ఉన్నత పాఠశాల

బోధనా మాధ్యమం- ఆంగ్లం

గుర్తింపు- ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్

యాజమాన్యం- వైఎస్ఆర్ ఫౌండేషన్

ఉపాధ్యాయులు- 44 బోధనేతర సిబ్బంది- 31

## పట్టుకోండి చూద్దాం...

నెల్లూరు, మే 3, కాకాణి గోవర్ధన్ రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఏప్రిల్ మూడో తేదీన ఆయన పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకూ ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన మాత్రం దొరకడం లేదు. హైకోర్టులో కాకాణి గోవర్ధన్ రెడ్డి ముందస్తు బెయిల్ తిరస్కరించడంతో ఆయన అప్పటి నుంచి అదృశ్యమయ్యారు. అప్పటి నుంచి దాదాపు ఏడు బృందాలు పోలీసులు నిరంతరం గాలిస్తున్నాయి. ఎక్కడా ఆయన ఆచూకీ దొరకడం లేదు. గత కొన్ని రోజులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి కనిపెట్టలేకపోవడంతో పోలీసులపై ప్రభుత్వం పెద్దలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. దాదాపు నెల రోజుల నుంచి కాకాణి తప్పించుకుతిరుగుతున్న పట్టుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీసుల విచారణకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారు. హైకోర్టులో కూడా ఆయనకు ముందస్తు బెయిల్ రాకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి తప్పించుకుతిరుగుతుండటంతో నెల్లూరు, హైదరాబాద్, చెన్నై ప్రాంతాలకు వెళ్లిన పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదయింది. విచారణకు హాజరు కాకుండా ఉన్న కాకాణిని ఎలాగైనా అరెస్ట్ చేయాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఎన్నిమార్లు ఇంటికి వెళ్లినా కుటుంబ సభ్యుల నుంచి మాత్రం ఒకటే సమాధానం. తమకు తెలియదని, కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో పాటు ఆయన ఎక్కడకు వెళ్లారన్నది అర్థం కాకుండా ఉంది.

## చిన్నారులకు ఆధార్ క్యాంపులు

తిరుపతి, మే 3, (న్యూస్ పల్స్)ఏపీలో ఆరేళ్ల లోపు చిన్నారులందరికీ ఆధార్ కార్డు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన చర్యలు చేపట్టింది. ఈ మేరకు మే నెలలో రెండు విడతలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలను నిర్వహించనున్నారు. మొదటి విడత మే 5వ తేదీ నుంచి ప్రారంభమై 8వ తేదీ వరకు కొనసాగుతుంది. రెండవ విడత మే 12వ తేదీ నుంచి మొదలై 15వ తేదీ వరకు జరుగుతుంది. ఈ ప్రత్యేక శిబిరాలు గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంటాయి.చిన్నారులకు ఆధార్ నమోదు చేయించడం చాలా సులభమైన ప్రక్రియ. తల్లిదండ్రులు కేవలం తమ పిల్లల జనన ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని శిబిరానికి హాజరైతే సరిపోతుంది. సచివాలయ సిబ్బంది అక్కడ ఉచితంగా ఆధార్ నమోదు ప్రక్రియను పూర్తి చేస్తారు. ఎటువంటి అదనపు పత్రాలు లేదా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు జనన ధ్రువీకరణ పత్రాలు పొందిన 1.07 లక్షల మంది పిల్లలకు ఇంకా ఆధార్ నమోదు పూర్తి చేయాల్సి ఉంది. ఈ ప్రత్యేక శిబిరాల ద్వారా వీలైనంత ఎక్కువ మంది పిల్లలకు ఆధార్ అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒకవేళ మీ ఆరేళ్ల లోపు పిల్లలకు ఇదివరకే ఆధార్ కార్డు ఉన్నట్లయితే ఆ విషయాన్ని సంబంధిత సచివాలయ సిబ్బందికి తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనివల్ల డేటా కచ్చితంగా తెలుస్తోంది.ఆధార్ కార్డు అనేది భారతదేశంలో ఒక ముఖ్యమైన గుర్తింపు పత్రం. ఇది పిల్లలకు అనేక ప్రభుత్వ పథకాలు,సేవలను పొందడానికి అవసరం. ముఖ్యంగా పాఠశాలల్లో ప్రవేశాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను పొందడానికి ఆధార్ తప్పనిసరి. భవిష్యత్తులో కూడా అనేక అవసరాలకు ఇది ఉపయోగపడుతుంది.ప్రత్యేక శిబిరాల పూర్తి షెడ్యూల్:మొదటి విడత: మే 5, 6, 7, 8 తేదీలురెండవ విడత: మే 12, 13, 14, 15 తేదీలుఈ తేదీల్లో మీ గ్రామ లేదా వార్డు సచివాలయానికి మీ పిల్లల జనన ధ్రువీకరణ పత్రంతో వెళ్లి ఆధార్ నమోదు చేయించుకోవాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.




# నేడు చెన్నైతో ఆర్‌సీబీ పోరు.. మ్యాచ్‌కు వానగండం..!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగనున్నది. ఈ సీజన్‌లో ఈ రెండు జట్లు తలపడటం ఇది రెండోసారి. ప్రస్తుతం ఆర్‌సీబీ పాయింట్ల పట్టికలో మూడోస్థానంలో ఉన్నది. ఈసారైనా కప్పు కొట్టాలని భావిస్తున్న ఆర్‌సీబీ.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలువాలని భావిస్తున్నది. ఆర్‌సీబీ ఖీఅః 10 మ్యాచ్‌ల్లో ఏడు విజయాలు, మూడు పరాజయాలతో 14 పాయింట్లతో మూడవ స్థానంలో ఉంది. మరోవైపు, సీజన్‌లో చెత్త ప్రదర్శనతో ప్లేఆఫ్ రేసు నుంచి చెన్నై సూపర్ కింగ్స్ నిష్క్రమించింది.సీఎస్‌కే ఆడిన పది మ్యాచుల్లో ఎనిమిది మ్యాచుల్లో ఓడిపోయింది. కేవలం రెండు మ్యాచుల్లో మాత్రమే విజయం సాధించింది. సీఎస్‌కే చెత్త ఫామ్ కొనసాగుతున్నా.. అభిమానులు మాత్రం మ్యాచ్ కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్‌లో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ ఆడనున్నారు. ప్రస్తుతం విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. టోర్నమెంట్‌లో ఇప్పటివరకు అతను 443 పరుగులు చేశాడు. అదే సమయంలో ధోనీ తన కెరియర్ చివరి దశలో ఉన్నందున.. మహిని చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు తరలిరానున్నారు. ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నప్పటికీ.. ఈ మ్యాచ్‌కు వానగండం పొంచి ఉన్నది. గత కొద్దిరోజులుగా బెంగళూరులో



వర్షాలు కొనసాగుతున్నాయి. శనివారం సాయంత్రం సైతం ఉరుములు, మెరుపులతో కూడిన వానపడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది.బెంగళూరులో శనివారం వానపడే అవకాశం 70శాతం ఉందని అంచనా వేసింది. రాత్రి 8 నుంచి 10 గంటల మధ్య కూడా వర్షం పడే అవకాశం ఛాన్స్ ఉందని తెలిపింది. దాంతో మ్యాచ్ జరుగుతుందా? లేదా? అని అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే, చిన్నస్వామి స్టేడియం డ్రైనేజీ వ్యవస్థ బాగుందని.. మ్యాచ్‌కు ముందు వర్షం పడితే వీలైనంత త్వరగా ఆట ప్రారంభించేందుకు మైదానం వేగంగా సిద్ధం చేయవచ్చని స్టేడియం నిర్వాహకులు పేర్కొంటున్నారు. వర్షం కారణంగా, ఆర్‌సీబీ, సీఎస్‌కే ప్రాక్టీస్ సైతం ప్రభావితమైంది. బెంగళూరులో మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడం ఈ సీజన్‌లో ఇదే తొలిసారి కాదు. ఇంతకు ముందు వర్షం కారణంగా ఆర్‌సీబీ-పంజాబ్ మధ్య మ్యాచ్ ఆలస్యంగా మొదైలంది. దాంతో 20 ఓవర్ల మ్యాచ్‌కు కుదించారు. నేటి మ్యాచ్ మాత్రం 20-20 ఓవర్లు జరగాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# ఐపీఎల్ టైటిల్ పోరులో ఆర్‌సీబీ బలమైన పోటీదారే : సునీల్ గవాస్కర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్ రేసులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు బలమైన పోటీదారని భారత జట్టు మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ అన్నారు. ప్రస్తుత సీజన్‌లో ఆర్‌సీబీ అద్భుతంగా రాణిస్తున్నది. ఆడిన పది మ్యాచుల్లో ఏడు విజయాలు, మూడో ఓటములతో 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడోస్థానంలో ఉన్నది. ఈ సీజన్‌లో ఆర్‌సీబీ ఫుల్ ఫామ్‌లో కనిపిస్తున్నది. గతం కంటే భిన్నంగా ఈ సారి అన్నిరంగాల్లో సమతూకంగా కనిపిస్తున్నది. టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, దేవ్‌దత్ పడిక్కల్, జోష్ హాజిల్‌వుడ్ రూపంలో ఆ జట్టుకు మ్యాచ్ విన్నింగ్ ఆటగాళ్లు ఉన్నారు. జట్టు ఫామ్ గురించి మాట్లాడితే.. ముంబై ఇండియన్స్ మాత్రమే ఆర్‌సీబీ ఆల్ రౌండ్ బలానికి దగ్గరగా ఉన్న జట్టు గవాస్కర్ పేర్కొన్నారు. అయితే, ఆర్‌సీబీ ఐపీఎల్ టైటిల్‌కు బలమైన పోటీదారుగా గవాస్కర్ అభివర్ణించారు.స్పోర్ట్స్ వెబ్‌సైట్‌తో మాట్లాడుతూ.. 'ఆర్‌సీబీ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తుంది. అద్భుతంగా ఫీల్డింగ్ కూడా చేస్తుంది. ముంబయి జట్టుకు దగ్గరగా ఉంది. ముంబయి ఇప్పుడే వరుస విజయాలు సాధిస్తుంది. మరో మూడు కీలకమైన మ్యాచ్‌లు ఆ జట్టుకు ఉన్నాయని.. అదే ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా? అన్నది ప్రశ్న. ఈ జోరును ఎలా కొనసాగించాలి అనేది ముఖ్యం. కానీ, ఆర్‌సీబీ ఖచ్చితంగా టైటిల్ పోరులో బలమైన జట్టు. సొంత మైదానంలో రికార్డు బాగాలేదు' అన్నారు. ఆర్‌సీబీ ఇప్పటి వరకు సొంత మైదానంలో జరిగిన మ్యాచుల్లో ఓటమిపాలైంది. ఇంకా ఆర్‌సీబీకి మూడు మ్యాచులు మిగిలి ఉన్నాయి. ఇందులో రెండు ఐపీఎల్ 2025 సీజన్‌లో ఒకసారి ఓడిన జట్లతోనే ఉన్నాయి. ఆర్‌సీబీకి నాలుగు మ్యాచుల్లో మూడు సొంత మైదానాల్లోనే ఉన్నాయి. చిన్నస్వామి మైదానంలో ఆర్‌సీబీ రికార్డును పరిశీలిస్తే.. ఇక్కడ రాణించడం ఆ జట్టుకు సవాల్‌గా మారింది. ఆర్‌సీబీ సొంత మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్ శనివారం తలపడనున్నది. మరి మ్యాచ్‌లో విజయం సాధిస్తుందా? లేదా? చూడాల్సిందే.



# మళ్లీ టీమిండియా జెర్సీని ధరించాలనుకుంటున్నా..:స్టార్ క్రికెటర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 జోరుగా కొనసాగుతోంది. 18వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అజింక్యా రహానే టీమిండియాలోకి తిరిగి రావడం గురించి కీలక ప్రకటన చేశాడు. రెండేళ్లుగా భారత జట్టుకు దూరంగా ఉన్న రహానే మాట్లాడుతూ.. ప్రతిరోజూ తాను నిద్ర లేచినప్పుడు తాను ఏ లక్ష్యాలను సాధించాలనుకుంటున్నానో ఆలోచిస్తానని.. తనకు దేశానికి ప్రాతినిధ్యం వహించడం కంటే మరీది ముఖ్యమైనది కాదన్నాడు. తాను తన దేశానికి ప్రాతినిధ్య వహించాలనుకుంటున్నాన్నాడు. తాను మళ్లీ టీమిండియా జెర్సీ ధరించాలనుకుంటున్నట్లు అజింక్య రహానే తన మనస్సులోని మాటను బయటపెట్టాడు.టీమిండియా నుంచి తొలగించబడిన తర్వాత అజింక్యా రహానే తన బాధను వ్యక్తం చేశాడు. తాను ఎప్పుడూ మైదానంలో బాగా రాణించేందుకే ప్రయత్నం చేస్తూ ఉంటానని రహానే చెప్పుకొచ్చాడు. తాను 100 శాతం కంటే ఎక్కువ ఇచ్చేందుకు ప్రయత్నిస్తానని చెప్పాడు. అజింక్య రహానే చివరిసారిగా 2023లో భారత్ తరఫున టెస్ట్ మ్యాచ్ ఆడాడు. అజింక్య రహానే దశాబ్ధం పాటు టీమిండియాలో కీలకంగా ఉన్నాడు. ఆ తర్వాత జట్టుకు దూరమయ్యాడు. అయినప్పటికీ ఇంకా టీమిండియా తరఫున ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఈ ప్రకటన ద్వారా తాను ఆడటానికి సిద్ధంగా ఉన్నానని.. తన పేరును పరిగణనలోకి తీసుకోవాలని సెలెక్టర్లకు స్పష్టమైన సందేశం ఇచ్చాడు.నిజానికి ఐపీఎల్ 2025 తర్వాత జూన్‌లో భారత జట్టు 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటించబోతోంది. ఈ సిరీస్‌కు ముందు అజింక్యా రహానే తన సన్నాహాలను ప్రస్తావించాడు. తనలో ఇంకా ఆ ఆకలి, అభిరుచి మిగిలి ఉన్నాయని స్పష్టంగా చెప్పాడు.ఐపీఎల్‌లో అజింక్యా రహానే మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఈ కుడిచేతి వాటం స్టార్ బ్యాటర్ ఇప్పటివరకు కోల్‌కతా తరఫున ఆడిన 10 మ్యాచ్‌ల్లో 297 పరుగులు చేశాడు. ఆ జట్టు తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రహానే నిలిచాడు.అజింక్యా రహానే ఇప్పటివరకు టీమిండియా తరఫున 85 టెస్టు మ్యాచ్‌ల్లో 38.46 సగటుతో 10256 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు ఉన్నాయి. రహానే 90 వన్డేల్లో 35.26 సగటుతో 3767 పరుగులు చేశాడు. రహానే 20 టీ20 మ్యాచ్‌ల్లో 375 పరుగులు చేశాడు.



# సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్ వెళ్లొచ్చు..! కానీ, అలా కావాలంటే జరగాల్సింది అద్భుతమే..!




గుజరాత్ టైటాన్స్ చేతిలో పరాజంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్ ఆశలు మరింత క్లిష్టంగా మారాయి. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై గుజరాత్ 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. దాంతో ఆరెంజ్ ఆర్మీ ప్లే ఆఫ్ ఆశలు సన్నగిల్లాయి. అయితే, హైదరాబాద్ జట్టుకు పూర్తిగా ప్లేఆఫ్ వెళ్లేందుకు మార్గం ఇంకా ఉన్నది. హైదరాబాద్ ఇప్పటి వరకు ఆడిన పది మ్యాచుల్లో మూడు విజయాలు, ఏడు ఓటములతో ఆరు పాయింట్లతో పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉన్నది. మరో వైపు గుజరాత్ జట్టు ప్లేఆఫ్‌కు మరింత దగ్గరైంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో ఉన్నది. ఏడు విజయాలు, మూడు ఓటములతో 14 పాయింట్లతో రెండోస్థానంలో కొనసాగుతున్నది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 224 పరుగులు చేసింది. ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో ఆరు వికెట్లకు కేవలం 186 పరుగులు మాత్రమే చేయగలిగింది.సన్‌రైజర్స్ ప్లేఆఫ్ రేసులో నిలువాలంటే తప్పనిసరిగా మిగతా నాలుగు మ్యాచుల్లో తప్పనిసరిగా గెలవాల్సిందే. అదే సమయంలో ఇతర జట్ల ఫలితాలపై సన్‌రైజర్స్ ఆధారపడాల్సి ఉంటుంది. సన్‌రైజర్స్ నెట్ రన్‌రేట్ సైతం మెరుగుపరుచుకోవాల్సిందే. ఇందు కోసం ప్రతి మ్యాచ్‌లో ప్రత్యర్థి జట్లను భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. మిగతా నాలుగు మ్యాచుల్లో అలా చేయగలిగితే 14 పాయింట్లు ఉంటాయి. గత సీజన్‌లో ఆర్‌సీబీ సైతం ఇదే 14 పాయింట్లతో ప్లేఆఫ్ చేరుకోగలిగింది. ప్రస్తుతం ముంబయి, గుజరాత్, ఆర్‌సీబీ 14 పాయింట్లతో ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో నాలుగోస్థానంలో ఉన్నది. ఇక సన్‌రైజర్స్ ప్లేఆఫ్ చేరుకోవాలంటే.. పంజాబ్ మిగతా అన్ని మ్యాచుల్లోనూ ఓడిపోవాల్సి ఉంటుంది.రెండోస్థానంలో ఉన్న గుజరాత్ సైతం ప్రత్యర్థి జట్టు చేతిలో భారీ తేడాతో ఓడిపోవాల్సి ఉంటుంది. ఢిల్లీ జట్టు పంజాబ్, గుజరాత్ జట్లను ఓడించాలి. లక్నో జట్టు పంజాబ్, గుజరాత్ జట్లను ఓడించాలి. బెంగళూరు రాయల్ చాలెంజర్స్ జట్టు సన్‌రైజర్స్‌పై ఓడిపోవాలి. కేకేఆర్ జట్టు సైతం నాలుగు మ్యాచుల్లో రెండింట్లో ఓడిపోవాల్సి ఉంటుంది. ఇవన్నీ సాధ్యమైతేనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్‌కు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. ఇలా జరిగితే సన్‌రైజర్స్, లక్నో, గుజరాత్ జట్లు 14 పాయింట్లతో ఉంటాయి. సన్‌రైజర్స్ జట్టు మెరుగైన రన్‌రేట్ ఉంటే.. చివరి నాలుగు స్థానాల్లోనే నిలిచే ఛాన్స్ ఉంటుంది. ఇది అంత సులభం కాదు. సన్‌రైజర్స్ ప్లేఆఫ్ చేరుకునే అవకాశాలు చాలా తక్కువగానే ఉన్నాయి.. అద్భుతం జరిగితే

# స్టన్నింగ్ క్యాచ్ పట్టిన రషీద్ ఖాన్..



అహ్మదాబాద్: రషీద్ ఖాన్‌స్టన్నింగ్ క్యాచ్ పట్టాడు. సన్‌రైజర్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో.. గుజరాత్ ఫీల్డర్ రషీద్ డైవ్ చేసి బంతిని అందుకున్నాడు. ట్రావిస్ హెడ్ కొట్టిన భారీ షాట్‌కు.. బంతి గాలిలోకి ఎగింది. అయితే ఆఫ్ఘనిస్తాన్ ఆల్‌రౌండర్ అద్భుతమైన రీతిలో ఆ క్యాచ్‌ను పట్టుకున్నాడు. సుమారు 32 మీటర్ల దూరం పరుగు తీసి.. చివర్లో డైవ్ చేసి క్యాచ్ అందుకున్నాడు రషీద్ ఖాన్. డీప్ మిడ్ స్థానంలో ఫీల్డింగ్ చేస్తూ రషీద్ పట్టిన ఆ క్యాచ్ అందర్నీ స్టన్ చేస్తోంది. ఈ యేటి ఐపీఎల్‌లో ఇదే బెస్ట్ క్యాచ్ అన్న కామెంట్స్ వస్తున్నాయి. ఆ క్యాచ్‌కు చెందిన వీడియో కూడా వైరల్ అవుతున్నది.శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో రైజర్స్ 38 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమిపాలైంది. గుజరాత్ నిర్దేశించిన 225 పరుగుల లక్ష్యఛేదనలో హైదరాబాద్ 20 ఓవర్లలో 186/6 స్కోరుకు పరిమితమైంది. అభిషేక్‌శర్మ(41 బంతుల్లో 74, 4ఫోర్లు, 6సిక్స్‌లు) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నా లాభం లేకపోయింది. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ రెండేసి వికెట్లు తీశారు.

# మరో కీలక రికార్డుకు చేరువలో కింగ్ కోహ్లీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 జోరుగా సాగుతోంది. నేడు(మే 3) చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య కీలక మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో అందరి చూపు ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లీపైనే ఉంటుంది. చెన్నైతో జరగనున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ కీలక రికార్డును సృష్టించే అవకాశం ఉంది. ఈ రోజు 51 పరుగులు చేయడం ద్వారా కింగ్ కోహ్లీ డేవిడ్ వార్నర్ రికార్డును కూడా బ్రేక్ చేయగలడు.ఐపీఎల్‌లో ఒకే జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ డేవిడ్ వార్నర్ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం అత్యధిక పరుగుల రికార్డు డేవిడ్ వార్నర్ పేరిట ఉంది. డేవిడ్ వార్నర్ పంజాబ్ కింగ్స్‌తో జరిగిన 26 మ్యాచ్‌ల్లో 1134 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ చెన్నైతో జరిగిన 34 మ్యాచ్‌ల్లో 37.37 సగటు, 125.46 స్ట్రైక్ రేట్‌తో 1084 పరుగులు చేశాడు. ఇందులో 9 అర్ధ సెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ బెస్ట్ స్కోరు 90 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. ఇప్పుడు విరాట్ కోహ్లీ 51 పరుగులు చేస్తే వార్నర్ రికార్డు బ్రేక్ అవుతుంది.

ఐపీఎల్‌లో ఒక జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లు వీరే..

1. డేవిడ్ వార్నర్ - 1134 పరుగులు (పంజాబ్ కింగ్స్‌పై)
2. విరాట్ కోహ్లీ - 1130 పరుగులు (ఢిల్లీ క్యాపిటల్స్‌పై)
3. విరాట్ కోహ్లీ - 1104 పరుగులు (పంజాబ్ కింగ్స్‌పై)
4. డేవిడ్ వార్నర్- 1093 పరుగులు (కేకేఆర్ పై)
5. విరాట్ కోహ్లీ - 1084 పరుగులు (సీఎస్కేపై)
6. రోహిత్ శర్మ- 1083 పరుగులు (కేకేఆర్‌పై)

1100 పరుగులు చేరుకోవడానికి చేరువలో విరాట్ కోహ్లీ

ఐపీఎల్‌లో చాలా పరుగులు చేసిన విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఒక జట్టుపై రెండుసార్లు 1100 ప్లస్ రన్స్ చేశాడు. విరాట్ కోహ్లీ ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్టుపై ఈ ఘనత సాధించాడు. ఇప్పుడు విరాట్ కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్‌పై కూడా 1100 పరుగులు పూర్తి చేయగలడు. దీనికి వారికి 16 పరుగులు మాత్రమే అవసరం.ఐపీఎల్ 2025లో విరాట్ కోహ్లీ?ఐపీఎల్ 2025లో విరాట్ కోహ్లీ 10 మ్యాచ్‌ల్లో 63.29 సగటుతో 443 పరుగులు చేశాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో విరాట్ కోహ్లీ 5వ స్థానంలో కొనసాగుతున్నాడు.

# కాల్చిన మొక్కజొన్న తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.



వర్షాకాలంలో వేడివేడి కాల్చిన మొక్కజొన్న తినడం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది కదా! కానీ, దీని వెనుక దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు మీకు తెలుసా? కాల్చిన మొక్కజొన్నలో పుష్కలంగా ఉండే పోషకాలు మన శరీరానికి ఎన్నో మేలు చేస్తాయి. ఇది పౌష్టికమైన ఆహారంగా మాత్రమే కాకుండా, రుచికరమైన తినుబండారంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఇది విటమిన్లు, ఖనిజాల కలయికతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. 1. అధిక మోతాదులో ఫైబర్ కాల్చిన మొక్కజొన్నలో మేలైన పీచ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపడంలో కూడా ఇది సహాయపడుతుంది. దీనిలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను నివారిస్తుంది. "పొట్టు మినపప్పును పక్కన పెట్టేస్తున్నారా? అయితే ఎంత నష్టపోతున్నారో తెలుసా?" 2. హృదయ ఆరోగ్యానికి మేలు ఇందులో ఉండే మంచి కొవ్వులు, ఫైటోన్యూట్రియెంట్లు రక్తనాళాల కాఠిన్యాన్ని తగ్గిస్తాయి. ఇది హృదయ సంబంధ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. మొక్కజొన్నలో ఉన్న సహజ కార్బోహైడ్రేట్లు శరీరానికి వెంటనే శక్తిని అందిస్తాయి. ఇది ప్రత్యేకంగా శారీరకంగా శ్రమ చేసే వారికి ఎంతో ఉపయోగకరం. 3. యాంటీ ఆక్సిడెంట్లు మొక్కజొన్నలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి, వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తాయి. చర్మానికి ఆరోగ్యకరమైన కాంతి అందించడంలో కూడా ఇది సహాయపడుతుంది. కాల్చిన మొక్కజొన్నలో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉన్నాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. 4. రోగ నిరోధక శక్తి పెంపు కాల్చిన మొక్కజొన్నలో విటమిన్ సి (ఎతిబిజీఎతిని అ) ఎక్కువగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలపరచడంలో సహాయపడుతుంది. దీనిలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ రోగులు దీన్ని మితంగా తీసుకుంటే లాభపడతారు. "పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?"వారి గుడిలో గందరగోళం సృష్టించిన దుండగులు.. కఠినంగా శిక్షించాలని డిమాండ్ । ాానివతినిటతిజీ 5. బరువును అదుపులోకి కాల్చిన మొక్కజొన్నలో తక్కువ కేలరీలు ఉంటాయి. ఇది పొట్ట నిండిన భావనను కలిగిస్తే, బరువు తగ్గే ప్రణాళికలో ఉన్నవారికి ఇది సరైన ఆహారంగా మారుతుంది. అయితే వీటిని మితంగానే తీసుకోవడం ఆరోగ్యకరం. కానీ కొన్నిసార్లు మొక్కజొన్న తిన్నప్పుడు పీచు మోతాదుతో జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. కాల్చిన మొక్కజొన్న పౌష్టిక విలువలతో నిండిపోయి ఉంటుంది. ఇది ఆరోగ్యం మెరుగుపరచడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జ్యూసులు, స్నాక్స్ స్థానంలో కాల్చిన మొక్కజొన్నను తీసుకోవడం మీ ఆరోగ్యానికి ఉత్తమ ఎంపిక. మొక్కజొన్నను పిండి చేసి, దోసెలు, ఇడ్లీలు తయారు చేయవచ్చు.

# పొట్టు మినపప్పును పక్కన పెట్టేస్తున్నారా? అయితే ఎంత నష్టపోతున్నారో తెలుసా?



పొట్టు మినపప్పు, అనగా గింజ తొక్కు తొలగించకుండా ఉంచిన మినపప్పు. ఈ పొట్టు మినపప్పు కు భారతీయ ఆహారంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఇది ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే పప్పులలో ఒకటిగా గుర్తించబడింది. పప్పుల శ్రేణిలో రుచికరమైన వంటకాలకు ఇది వాడుతారు. ఇది పోషక పదార్థాల్లో సమృద్ధిగా ఉండి ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయప డుతుంది. సంప్రదాయ వంటకాలల ో దీనికి విశేష స్థానం ఉంది. పొట్టు మినపప్పులో ఉండే పోషకాలు శరీర కండరాల అభివృద్ధి కోసం అత్యవసరమైన ప్రోటీన్లు సమృద్ధిగా ఉన్నాయి. జీర్ణశక్తి కోసం దీనిలో ఉన్న ఆహార ఫైబర్ ఉపయోగ ˇపడుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీనిలో ఉండే క్యాల్షియం, మెగ్నీషియం, ఎముకల ఆరోగ్యానికి పెంపొ ందిస్తాం ు.ముఖ్యంగా ః విటమిన్లు, శక్తిని అందించడంలో, మెదడు కార్యకలాపాలను పెంపొం దించడ ˇంలో తోడ్పడతాయి. గాల్‌బ్లాడర్‌లో స్టోన్స్ ఎందుకు ఏర్పడతాయి..? సర్జరీ తప్పనిసరా..?" పొట్టు మినపప్పు ప్రయోజనాలు 1. జీర్ణశక్తి మెరుగుదల పొట్టు మినపప్పులో ఫైబర్ అధికంగా ఉండడం వలన జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేస్తుంది. పేగుల్లో వ్యర్థాలను సులభంగా బయటకు పంపే విధంగా ఇది సహాయపడుతుంది. 2. రక్తహీనత నివారణ ఐరన్ అధికంగా ఉండటం వలన రక్తహీనత సమస్యతో బాధపడే వారికి ఇది మంచిదిగా పనిచేస్తుంది. గర్భిణీ స్త్రీలు కూడా దీనిని తీసుకోవడం వల్ల ఉపయోగాలు పొందవచ్చు. 3. శక్తి పెంపొందిస్తుంది. ప్రోటీన్ ఎక్కువగా ఉండడం వలన శక్తి వినియోగానికి, కండరాల బలవృద్ధికి ఉపయోగపడుతుంది. క్రమం తప్పకుండా పొట్టు మినపప్పు వాడటం వలన శరీరం శక్తివంతంగా ఉంటుంది. "దోసకాయ తింటున్నారా? అయితే ఇవి తెలుసుకోండి!" 4. చర్మ ఆరోగ్యం పొట్టు మినపప్పులో ఉండే పోషకాల వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది చర్మ కణాల పునరుద్ధరణకు సహాయపడుతుంది. ఇందులో ఉన్న కల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఎముకల పటుత్వానికి పెంపొందిస్తాయి. 5. రక్తపోటు నియంత్రణ పొట్టు మినపప్పులో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతే కాకుండా పొట్టు మినపప్పులో ఉండే బి-విటమిన్లు , ఇతర ఖనిజాలు మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఇది మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. 6. హృదయ ఆరోగ్యం ఫైబర్ అధికంగా ఉండటం వలన పొట్టు మినపప్పు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. "మతిమరుపును తగ్గించే ఆయుర్వేద మూలికలు.. తరచూ తీసుకుంటే..?" ఎలా వాడాలి. పొట్టు మినపప్పును గారెలు, దోశలు వంటి వంటకాలలో వాడవచ్చు. రోజువారీ భోజనంలో చిన్న పరిమాణంలో తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే పొట్టు మినపప్పు వల్ల కలిగే నష్టాలు కూడా ఉన్నాయి. కొంతమందికి పొట్టు మినపప్పు జీర్ణించుకోవడం కష్టంగా ఉంటుంది. మరికొందరికి అలర్జీ కలిగించవచ్చు. ఏది ఏమైనా గాని క్రమం తప్పకుండా పొట్టు మినపప్పును ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

# మొటిమలు గిల్లుతున్నారా..?అయితే జరిగేది ఇదే..!

మొటిమలు అనేది చర్మంపై ఏర్పడే చిన్న చిన్న గుండ్రని గడ్డలు. ఇవి చాలా సాధారణమైన చర్మ సమస్య.మొటిమలు ఎందుకు వస్తాయి?మొటిమలు చర్మంపై ఉన్న చిన్న రంధ్రాలు (రోమ కుదుళ్ళు) మూసుకుపోయినప్పుడు ఏర్పడతాయి. ఈ రంధ్రాలలో సేబం అనే నూనె ఉత్పత్తి అవుతుంది. అదనపు సేబం మరియు చనిపోయిన చర్మ కణాలు కలిసి రంధ్రాలను మూసివేస్తాయి. ఈ మూసుకుపోయిన రంధ్రాలలో బ్యాక్టీరియా పెరిగి, మొటిమలు ఏర్పడతాయి. అవి ఎంత బాధించినా వాటిని గిల్లడం మంచిది కాదు. ఎందుకంటే మొటిమలు గిల్లితే చాలా సమస్యలు వస్తాయి. మొటిమలు గిల్లడం వల్ల వచ్చే నష్టాలు: మొటిమలు గిల్లితే చర్మం లోపలికి బ్యాక్టీరియా వెళ్లి ఇన్ఫెక్షన్ అవుతుంది. దీంతో మొటిమలు మరింత పెరిగి, నొప్పి ఎక్కువగా



అవుతుంది.మొటిమలు గిల్లితే మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు కొన్నిసార్లు శాశ్వతంగా ఉండిపోతాయి.మొటిమలను గిల్లితే చర్మం లోపల జలుబు గడ్డలు ఏర్పడతాయి. ఇవి తొలగించడం కష్టం.మొటిమలు గిల్లితే మొటిమల సంఖ్య పెరుగుతుంది. ఇది మొటిమల సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.మొటిమలు గిల్లితే చర్మం మీద చిన్న చిన్న గుంటలు ఏర్పడతాయి. ఇవి చర్మాన్ని ముడతలు పడేలా చేస్తాయి.మొటిమలు వల్ల ఇప్పటికే ఆత్మవిశ్వాసం తగ్గి ఉంటుంది. వాటిని గిల్లితే మరింత బాధపడతారు. " లోదుస్తులు ధరించి పడుకుంటే అంతే సంగతి..!" మొటిమలను ఎలా నిర్వహించాలి? రోజుకు రెండుసార్లు మంచి ఫేస్ వాష్‌తో ముఖం కడుక్కోవాలి.చాక్లెట్లు, కొవ్వు ఆహారం, ఫాస్ట్ ఫుడ్ తినడం తగ్గించాలి.నీరు శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపిస్తుంది.ఎండలో వెళ్ళేటప్పుడు సన్‌స్క్రీన్ వాడాలి.తగినంత నిద్ర చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.మొటిమల సమస్య తీవ్రంగా ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి.మొటిమలు గిల్లడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. బదులుగా చాలా నష్టాలు వస్తాయి. కాబట్టి మొటిమలను గిల్లకుండా ఉండటానికి ప్రయత్నించాలి.


# చికెన్ పచ్చడి తింటున్నారా..?



చికెన్ పచ్చడి అంటే తెలుగు వారికి పండుగే! రుచికరమైన చికెన్ ముక్కలు, వేడి మసాలాల కలయిక, ఇంకొంచెం పులుపు – ఇదంతా కలిసి ఒక అద్భుతమైన రుచిని కలిగిస్తుంది. అన్నం, రోటీతో పాటు, ఇది ఎలాంటి భోజనానికి అయినా ఒక అద్భుతమైన అనుబంధం. అంతేకాకుండా, ఇది చాలా రోజులు నిల్వ ఉంటుంది కాబట్టి, ముందుగానే తయారు చేసి పెట్టుకోవచ్చు.అయితే చికెన్ పచ్చడి వల్ల కొన్ని ఆరోగ్య నష్టాలు కూడా ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. చికెన్ పచ్చడి తినడం వల్ల వచ్చే నష్టాలు: చికెన్ పచ్చడిలో ఉండే నూనె, మాంసం వల్ల కేలరీలు అధికంగా ఉంటాయి. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు పెరిగి, బరువు పెరగడానికి దారితీస్తుంది.చికెన్ పచ్చడిలో ఉండే మసాలాలు కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. ముఖ్యంగా, అజీర్ణం, గ్యాస్, అల్సర్ వంటి సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలి.కొంతమందికి చికెన్ లేదా మసాలాలకు అలర్జీ ఉండవచ్చు. అలాంటి వారు చికెన్ పచ్చడిని తీసుకోవడం వల్ల చర్మం దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదుర్కోవచ్చు.చికెన్ పచ్చడిలో ఉప్పు అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచి, హృదయ సంబంధమైన సమస్యలకు దారితీయవచ్చు. చికెన్ పచ్చడిలో ఉండే కొవ్వు కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది గుండె జబ్బులు రావడానికి ప్రధాన కారణం. "ఊఎటవతీజీఎజీట: పుట్ట గొడుగుల బిర్యానీలో చికెన్ ముక్కలు..!" జాగ్రత్తలు: పరిమితంగా తీసుకోవాలి: చికెన్ పచ్చడిని పరిమితంగా, వారానికి కొన్ని సార్లు మాత్రమే తీసుకోవాలి.చికెన్ పచ్చడి తయారు చేసేటప్పుడు తక్కువ కొవ్వు గల చికెన్ ఉపయోగించడం మంచిది. ఉప్పును తక్కువగా వాడితే రక్తపోటు సమస్య తగ్గుతుంది.మసాలాలను తక్కువగా వాడితే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. చికెన్ లేదా మసాలాలకు అలర్జీ ఉన్నవారు చికెన్ పచ్చడిని తీసుకోకూడదు. ముగింపు: చికెన్ పచ్చడి ఒక రుచికరమైన వంటకం అయినప్పటికీ, దీనిని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. కాబట్టి, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం చికెన్ పచ్చడిని పరిమితంగా తీసుకోవడం మంచిది. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, మీరు తప్పకుండా మీ వైద్యుడిని సంప్రదించాలి.


# వారానికి రెండుసార్లు కన్నా ఎక్కువ తలస్నానం చేస్తున్నారా..?

తరచూ తలస్నానం చేయడం వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే అతిగా తలస్నానం చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. తరచూ తలస్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు: జుట్టు పొడిగా మారడం: తరచూ షాంపూ వాడటం వల్ల జుట్టులోని సహజ నూనెలు తొలగిపోయి జుట్టు పొడిగా, గరుకుగా మారుతుంది. జుట్టు రాలడం: అతిగా తలస్నానం చేయడం వల్ల జుట్టు రూట్స్ బలహీనపడి జుట్టు రాలడం పెరుగుతుంది. తల చర్మం సమస్యలు: తరచూ షాంపూ వాడటం వల్ల తల చర్మం పొడిబారడం, దురద, మొటిమలు వంటి సమస్యలు తలెత్తుతాయి. " చికెన్ పచ్చడి తింటున్నారా..?" జుట్టు రంగు మారడం: కొంతమందిలో తరచూ తలస్నానం చేయడం వల్ల జుట్టు త్వరగా తెల్లబడే అవకాశం ఉంది. జుట్టుకు ప్రకాశం తగ్గడం: జుట్టులోని సహజ నూనెలు తొలగిపోవడం వల్ల జుట్టుకు ప్రకాశం తగ్గి మందంగా కనిపిస్తుంది. ఎంత తరచుగా తలస్నానం చేయాలి? జుట్టు రకం: జుట్టు పొడిగా ఉంటే వారానికి రెండు సార్లు, జిడ్డుగా ఉంటే వారానికి మూడు సార్లు తలస్నానం చేయడం సరిపోతుంది. వాతావరణం: వేసవి కాలంలో ఎక్కువగా చెమట పడుతున్నప్పుడు తరచూ తలస్నానం చేయవచ్చు. వ్యాయామం: వ్యాయామం చేసిన తర్వాత తలస్నానం చేయడం మంచిది. ముఖ్యమైన విషయాలు: షాంపూ ఎంపిక: మీ జుట్టు రకానికి తగిన షాంపూను ఎంచుకోవడం ముఖ్యం. నీటి ఉష్ణోగ్రత: వెచ్చని నీటితో తలస్నానం చేయడం మంచిది. చల్లటి నీటితో లేదా వేడి నీటితో తలస్నానం చేయడం వల్ల జుట్టుకు హాని కలుగుతుంది. కండీషనర్ వాడకం: ప్రతిసారి తలస్నానం చేసిన తర్వాత కండీషనర్ వాడటం మంచిది. నూనె మర్దన: వారానికి ఒకసారి నూనె మర్దన చేయడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ముగింపు: తలస్నానం చేయడం చాలా ముఖ్యం అయినప్పటికీ, అతిగా చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి మీ జుట్టు రకం మరియు వాతావరణాన్ని బట్టి తలస్నానం చేయడం మంచిది. "ఎవజీబీబిఎ బితిజూబ: ఈ పండ్లు తింటే వయస్సు గుర్తించలేనంత యవ్వనంగా.. నిత్య నూతనంగా.." ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా సమస్య ఉంటే తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించండి.



# వీరింట 64రోజులు అదృష్టలక్ష్మి తాండవం ఖాయం చేసిన బుధుడు!

నవగ్రహాల్లో బుధ గ్రహానికి ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. గ్రహాల రాకుమారుడు గా చెప్పే బుధుడు అత్యంత శక్తివంతమైన గ్రహం. ప్రస్తుతం వృశ్చిక రాశిలో కొనసాగుతున్న బుధుడు జనవరి 4వ తేదీ వరకు వృశ్చిక రాశిలోనే సంచారం చేస్తూ కొన్ని రాశుల వారికి అఖండ ధన యోగాన్ని వరంగా ఇస్తున్నాడు. 64 రోజులు బుధ సంచారం సహజంగా ఏ రాశిలో అయినా మూడు వారాలకు మించి సంచరించని బుధుడు ఈసారి వృశ్చిక రాశిలో 64 రోజులు పాటు సంచారం చేస్తున్నాడు. దీంతో కొన్ని రాశుల వారికి ఊహించని ప్రయోజనాలను ఆర్థిక లాభాలను కలిగిస్తున్నాడు . జనవరి నాలుగో తేదీ వరకు బుధ సంచారంతో అదృష్టం కలిసి వచ్చే ఆ రాశులు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. "కొత్త సంవత్సరంలో పులి పంజాను చీల్చి కోటీశ్వరులయ్యే రాశులు వీరే" వృషభరాశి వృషభ రాశి వారికి వృశ్చిక రాశిలో బుధ గ్రహ సంచారం కలిసివస్తుంది. జనవరి 4వ తేదీ లోపు వృషభ రాశి వారికి శుభ ఫలితాలు రానున్నాయి. ఆర్థిక సమస్యల నుంచి విముక్తి లభించడమే కాకుండా వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో పురోగతి కనిపిస్తుంది. పెళ్ళికాని వారికి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. కర్కాటక రాశి కర్కాటక రాశి వారికి వృశ్చిక రాశిలో బుధ సంచారం అదృష్టాన్ని ఇస్తుంది. కర్కాటక రాశి జాతకులకు ఆస్తి, గృహ సంబంధిత విషయాలలో వివాదాలు పరిష్కారం అవుతాయి. వర్తక వ్యాపారాలు చేసే వారికి ఆర్థిక లాభాలు వస్తాయి. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కొత్త వ్యక్తులతో పరిచయాలు మీకు మంచి ఫలితాలను ఇస్తాయి. ఉద్యోగ జీవితం ప్రయోజనకరంగా ఉంటుంది.




# తక్కువ అంచనా వేయొద్దు.. నాని వన్ లైనర్స్ ఎవరికోసం..?



న్యాచురల్ స్టార్ నాని హిట్ 3 తో మరో హిట్ కొట్టాడు. శైలేష్ కొలనుతో హిట్ ఫ్రాంచైజీ లో భాగంగా హిట్ ది థర్డ్ కేస్ సినిమాను నాని తన భుజాన వేసుకుని నడిపించాడు. సినిమా గురించి నాని ముందు చెబుతున్న మాట నిన్న సినిమా రిలీజ్ అయ్యాక ఫలితం తెలిశాక అర్థమైంది. సైంధవ్ తో ఫ్లాప్ లో ఉన్న డైరెక్టర్ ని హిట్ 3 తో హిట్ ట్రాక్ ఎక్కించిన క్రెడిట్ నానికి దక్కుతుంది. ఆడియన్స్ పల్స్ తెలిసిన హీరోగా నాని సినిమా సినిమాకు తన రేంజ్ పెంచుకుంటూ వెళ్తున్నాడు. హిట్ 3 సినిమాలో నాని నెక్స్ట్ లెవెల్ మాస్ విధ్వంస ఆడియన్స్ మైండ్ బ్లాక్ అయ్యేలా చేసింది. ఎంచుకున్న కథ ప్రకారంగానే తన ఆహార్యం.. అభినయం చూపించడం ప్రతి హీరో చేసే పనే.. కానీ ఎంచుకున్న కథలోకి ఆడియన్స్ ని కనెక్ట్ చేయడం అన్నది నాని దగ్గరే నేర్చుకోవాలి. హిట్ 3 విషయంలో వైలెన్స్ ని కూడా వాలిడ్ అనిపించేలా చేశాడు. ఐతే ఈ సినిమాలో నాని చేసిన అర్జున్ సర్కార్ పాత్ర చెప్పిన వన్ లైనర్స్ సర్ప్రైజ్ చేశాయి. నన్ను తక్కువ అంచనా వేయొద్దు అని నాని తనకు తానుగా చెబుతున్న మాటలుగా ఇవి అర్థమవుతున్నాయి. సినిమాలో ఒక సీన్ లో సూటేసుకున్న నానిని విలన్ క్లాస్ అంటాడు. దానికి నాని బదులుస్తూ అలా అనుకునే ఇన్నాళ్లు మోసపోయారు జనాలు అని అంటాడు. ఒక ఫైట్ లో లేడీ నానితో నువ్వు ఇక్కడ సర్వైవ్ అవ్వలేవు అని అంటే.. కెరీర్ బిగినింగ్ నుంచి వింటున్నా ఈ మాట అని ఆమె గొంతులో కత్తి దించుతాడు. ఇలా నాని చెప్పిన వన్ లైనర్స్ తన క్యారెక్టర్ కోసం రాసినవే అయినా కూడా తనని తక్కువ అంచనా వేస్తున్న ప్రతి ఒక్కరి కోసం అనిపించేలా ఉన్నాయి. నాని సినిమా అంటే చాలు పక్కా హిట్ అనేలా క్రేజ్ తెచ్చుకున్నాడు. హిట్ 3 ని క్రైం థ్రిల్లర్ తరహాలో కాకుండా ఒక కమర్షియల్ సినిమాగా మార్చిన తీరు బాగుంది. హిట్ ఫ్రాంచైజీలు అన్నీ ఇలానే కొనసాగుతాయా అని చెప్పడం కష్టం కానీ.. హిట్ 3 మాత్రం నాని వన్ మ్యాన్ షో అని చెప్పొచ్చు.



# ఆసక్తి పెంచుతున్న బకాసుర రెస్టారెంట్

టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ త్వరలోనే హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. బకాసుర రెస్టారెంట్ పేరుతో ఓ హంగర్ కామెడీ మూవీ చేస్తున్నాడు ప్రవీణ్. ఈ సినిమా ఫస్ట్ లుక్ ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో వైవా హర్ష టైటిల్ రోల్ పోషిస్తుండగా, షైనింగ్ ఫణి కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొన్నాళ్ల ముందట ప్రవీణ్ తర్వలోనే బకాసుర అనే పేరుతో రెస్టారెంట్ ను స్టార్ట్ చేయనున్నాడని వార్తలొచ్చిన విషయం తెలిసిందే. ఆల్రెడీ యాక్టర్ గా బిజీగా ఉన్న ప్రవీణ్ కు రెస్టారెంట్ ను స్టార్ట్ చేసి, దాని బాధ్యతలు తీసుకునేంత టైముందా అని అందరూ అనుకుంటున్న టైమ్ లో ఆ విషయంపై క్లారిటీ వచ్చేసింది. అయితే ప్రవీణ్ రెస్టారెంట్ స్టార్ట్ చేయడం లేదు. బకాసుర రెస్టారెంట్ అనే పేరుతో సినిమాను చేస్తున్నాడు. అందులో ప్రవీణ్ హీరోగా నటిస్తున్నాడనేది అసలు మ్యాటర్. తాజాగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ఆ పోస్టర్ లో ప్రవీణ్ వంట చేస్తూ పెద్ద గెరిటతో కనిపించగా, పక్కన విచిత్ర ఆకారాల్లో వైవా హర్ష, షైనింగ్ ఫణి కనిపించి పోస్టర్ ను మరింత ఇంట్రెస్టింగ్ గా మార్చారు. అదే పోస్టర్ లో పాడుబడిన పాత బంగళా, మోడుబోయిన చెట్టు చూస్తుంటే సినిమాలో హర్రర్ ఎలిమెంట్స్ కూడా ఉన్నట్టు అర్థమవుతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేయగా, ఆ లుక్ అందరినీ ఆకట్టుకుంటుంది. బకాసుర రెస్టారెంట్ సినిమాతో ప్రవీణ్ లోని కొత్త యాంగిల్ ను అందరూ చూస్తారని అందరూ చెప్పుకుంటున్నారు. హంగర్ కామెడీ అనే కొత్త కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని వర్గాల ఆడియన్స్ ను ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ చెప్తోంది. బకాసుర రెస్టారెంట్ అనే సినిమాతో ఎస్జె శివ దర్శకుడిగా పరిచయం కానుండగా, ఈ సినిమాను ఎస్జె మూవీస్ బ్యానర్ లో లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి నిర్మిస్తున్నారు.




# హిట్ డైరెక్టర్ ఇక వీటికే పరిమితమా?



చాలా మంది డైరెక్టర్లు ఒకే జానర్‌కు స్టికాన్ కాకుండా భిన్నమైన .జానర్‌లను టచ్ చేస్తూ ఉంటారు. కానీ కొంత మంది మాత్రం ఒకే జానర్‌కు స్టిక్ అయి సినిమాలు చేస్తుంటారు. ఆ కోవలోకి వస్తున్నారు యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌లో ఆప్టోమెట్రీ పూర్తి చేసిన శైలేష్ కొలను యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్‌లో పీహెచ్‌డీ చేసి డాక్టర్ అయ్యారు. అయితే తండ్రి శేషగిరిరావు కొలను సినిమా రంగంలో ప్రొడక్షన్ మేనేజర్‌గా వర్క్ చేయడంతో శైలేష్‌కు కూడా సినిమాపై ఆసక్తి ఏర్పడింది. దీంతో డాక్టర్ వృత్తిని పక్కన పెట్టి సినిమాల్లోకి రావాలనుకున్నారు. చెక్‌లిస్ట్ షార్ట్ ఫిలింతో దర్శకుడిగా ప్రయాణం మొదలు పెట్టి దాని ద్వారా 'హిట్' మూవీని తెరకెక్కించే అవకాశాన్ని దక్కించుకున్నారు. శైలేష్ కొలను డైరెక్టర్‌గా పరిచయం అవుతూ చేసిన మూవీ ఇది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై హీరో నాని సమర్పణలో ఈ క్రైమ్ థ్రిల్లర్ రూపొందింది. మంచి విజయాన్ని అందుకుంది. దీంతో ఈ మూవీకి కొనసాగింపుగా 'హిట్ 2'ని అడివి శేష్‌తో తీయడం, అది కూడా హిట్ అనిపించుకోవడం తెలిసిందే. దీని తరువాత హిట్ యూనివర్స్ నుంచి బయటికి వచ్చి శైలేష్ చేసిన మూవీ 'సైంధవ్'. ఇదొక యాక్షన్ థ్రిల్లర్. పక్కాగా చెప్పాలంటే ఇదొక మెడికల్ థ్రిల్లర్. మెడికల్ అంశాల నేపథ్యంలో సాగే సినిమా ఇది. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన ఈ మూవీ ఏ విషయంలోనూ ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది.

కూడా యాక్షన్ అండ్ క్రైమ్ థ్రిల్లర్‌లే. ఈ జానర్ సినిమాలు తప్ప మరో జానర్ శైలేష్ టచ్ చేయలేదు. హిట్ పేరుతో పోలీస్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌లని చేసిన శైలేష్ 'హిట్ 3'తో హిట్ అందుకోవడంతో ఇక తను ఈ జానర్ సినిమాలకే పరిమితమా? అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి.

# మే వచ్చినా వీరమల్లు సౌండ్ చేయట్లేదుగా

: పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు మరోసారి లేటవడంతో ఫ్యాన్స్ నిరాశకు గురవుతున్నారు. వీరమల్లు మే 9న రిలీజ్ కానుందని మేకర్స్ చెప్పారు. కానీ ఇప్పటికీ చిత్ర ప్రమోషన్స్ మొదలుపెట్టకపోవడంతో సినిమా వాయిదా కన్ఫర్మ్ అని అందరూ ఫిక్సయ్యారు. మే 9న వీరమల్లు రాకపోవడంతో ఆ డేట్ లో శ్రీవిష్ణు సింగిల్, సమంత ప్రొడక్షన్ లో రూపొందిన శుభం సినిమాలు ఆ డేట్ ను వాడుకుంటున్నాయి. అయితే వీరమల్లు సినిమా వాయిదా పడినప్పటికీ మేకర్స్ కొత్త రిలీజ్ డేట్ ను ఇంకా అనౌన్స్ చేయలేదు. ఈ సినిమా పోస్ట్‌పోన్ కు మెయిన్ రీజన్ పవన్ కళ్యాణ్ అనే విషయం తెలిసిందే. రాజకీయాలతో పవన్ బిజీగా ఇంకా పెండింగ్ లోనే ఉంది. ఈ కారణంతోనే రిలీజ్ డేట్ ఎప్పుడనేది మేకర్స్ ఫిక్స్ చేయలేకపోతున్నారు. ంశ్రీబనీ ఖీవజీట – తక్కువ అంచనా వేయొద్దు.. నాని వన్ లైనర్స్ ఎవరికోసం..? ఇదిలా ఉంటే కొంతమంది ఫ్యాన్స్ జూన్ లో సినిమా రిలీజవుతుందని భావిస్తున్నప్పటికీ అది కూడా అనుమానమే అంటున్నారు.

# రజనీ, కమల్‌లా చిరు ఎందుకు చేయడం లేదు!

సీనియర్ హీరోలు చాలా వరకు తమదైన మార్కు సినిమాలతో బాక్సీఫీస్‌ని దుమ్ముదులిపేస్తున్నారు. రికార్డు స్థాయి వసూళ్లతో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొంటూ అభిమానుల్ని షాక్‌కు గురి చేస్తూ వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ 'జైలర్' మూవీతతో బాక్సాఫీస్‌ని షేక్ చేసిన విషయం తెలిసిందే. హిట్టు కొడితే చాలు అని చేసిన 'జైలర్' రజనీకి తిరుగులేని విజయాన్ని అందించి కొత్తదారి చూపించింది. సన్ పిక్చర్స్ నిర్మాణంలో నెల్సన్ తెరకెక్కించారు. ఎలాంటి అంచనాలు లేకుండా తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైన ఈ మూవీ రజనీ కెరీర్‌లోనే రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. రజనీ మేనిరిజమ్స్, రజనీ మార్కు మెరుపులతో రూపొందిన ఈ సినిమా రికార్డు స్థాయిలో బాక్సాఫీస్ వద్ద రూ.650 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించింది. అదే ఊపుతో రజనీ చేసిన 'వేట్టయాన్' ఆ స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా వసూళ్ల పరంగా కూడా 'జైలర్'ని అధిగమించలేకపోయింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి లోకేష్ కనగరాజ్ 'కూలీ', నెల్సన్ 'జైలర్ 2' చిత్రాలపై పడింది. ఈ రెండు సినిమాలపై భారీ క్రేజ్ ఏర్పడింది. రెండింటిలోనూ రజనీ తన ఏజ్‌కు తగ్గ క్యారెక్టర్‌లో పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఏజ్‌కి తగ్గ కథలని, పాత్రలని ఎంచుకుంటూ రజనీ తన మార్కు స్టైల్‌తో బ్లాక్ బస్టర్లని దక్కించుకుంటున్నాడు. ఇదే ఫార్ములాని కమల్ హాసన్ కూడా ఫాలో అవుతున్నాడు. కమల్ హాసన్ విశ్వరూపం 2 తరువాత ఒక్క హిట్‌ని అందుకోలేకపోయారు. రెగ్యులర్ హీరో పాత్రల్లో నటిస్తూ చేసిన సినిమాలేవీ ఆడకపోవడంతో కొత్తగా ట్రై చేయాలని నిర్ణయించుకున్నారు. అప్పుడే తన ఏజ్‌కు తగ్గ పాత్రలతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకున్నారు. అలా నిర్ణయించుకుని చేసిన సినిమా 'విక్రమ్'. ఏడుపదుల వయసులో తన వయసుకు తగ్గ పాత్రలో కమల్ చేసిన ఈ మూవీ రికార్డు స్థాయి విజయాన్ని అందించి కమల్ కు సరికొత్త ఉత్సాహాన్ని అందించింది. విక్రమ్ అందించిన ఉత్సాహంతో కమల్ ఇప్పుడు శింబుతో కలిసి 'థగ్ లైఫ్ చేస్తున్నాడు. చిరు కూడా ఇదే ఫార్ములాని ఫాలో అయిపోయి సరికొత్త యాక్షన్ డ్రామాలకు తెరలేపాలని ఫ్యాన్స్‌తో పాటు సినీ లవర్స్ చాలా కాలంగా కోరుకుంటున్నారు. కానీ చిరు మాత్రం ఇప్పటికీ తన ఏజ్‌కు తగ్గ పాత్రలు చేయకుండా నేలవిడిచి సాము చేస్తున్నారు. ఇప్పటికైనా కమల్, రజనీలని ఫాలో అయితే కెరీర్ మరింత ఊపందుకుంటుందని, మరిన్ని కొత్త కథలు తెరపైకొస్తాయని ఇండస్ట్రీ వర్గాలు, సినీ లవర్స్ ఫీలవుతున్నారు. మరి చిరు అటు వైపుగా అడుగులు వేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే. ప్రస్తుతం చిరు 'విశ్వంభర'లో నటిస్తున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**